
డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB
CMD



www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర


అక్షరం సాక్షిగా..

సోమవారం
01-07-2024

సంపుటి : 01 | సంచిక : 58 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



HAPPY DOCTORS' DAY!
Dr. Kacham Nikitha
MS (Ortho)

2

# నమ్మకం లేదు దొర

- కేసీఆర్ హామీలను, భరోసాలపై అపనమ్మకం
- అన్నం పెట్టి బుజ్జగించినా ఆగని ఫిరాయింపులు
- సీఎం మీటింగ్‌కు ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు హాజరు
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో మంతనాలు
- త్వరలో పార్టీ మారుబోతున్నరని ప్రచారం
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సైతం సొంతగూటికి..?
- కేసీఆర్ వరుస మీటింగ్‌లు పెట్టినా ఆగని వలసలు

తెలంగాణ మాజీ సీఎం, గులాబీ దళపతి కేసీఆర్ మాటలు ఆ పార్టీ నేతలు నమ్మడం లేదా అంటే అవుననే సమాధానం వస్తోంది. పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వరుసగా కాంగ్రెస్ పార్టీలోకి మారడం బీఆర్ఎస్ పార్టీ నేతలను కలవరపెడుతోంది. ఆలస్యంగా మేల్కొన్న కేసీఆర్ పార్టీ కేడర్‌లో ధైర్యం నింపడానికి, నాయకుల ఫిరాయింపులను ఆపడానికి గత 10 రోజులుగా ఫామ్ హౌస్ వేదికగా పార్టీలోని ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలతో మీటింగులు పెడుతున్నారు. నేతలకు అభయం ఇస్తూ.. బుజ్జగిస్తూ పార్టీలోనే కొనసాగాలని, కష్టపడి పని చేయండని, త్వరలో మన ప్రభుత్వం వస్తుందని భరోసా ఇస్తున్నా-రు. అధినేత 'ఓకే సర్..' అని బయటకు వచ్చిన తెల్లారే పార్టీ మారుతున్నారు. దీన్ని బట్టి చూస్తే కేసీఆర్ మాటలను చాలామంది గులాబీ నేతలు నమ్మటంలేదని అర్థమైపోతోంది.

**విశ్వంభర, హైదరాబాద్ :**

ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కాలే యాదయ్యనే. కేసీఆర్ బతిమలాడుతుండగానే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిపోయిన విషయం తెలిసిందే. అంటే కేసీఆర్ చెబుతున్న మాటలను యాదయ్య నమ్మలేదని సుస్పష్టం. అలాగే మరో ఇద్దరు ఎమ్మెల్సీలు, మాజీ మంత్రి తొందరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

**సీఎం రివ్యూకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు**

శనివారం వరంగల్ జిల్లాకు వెళ్ళిన రేవంత్ రెడ్డి టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి విషయంలో రివ్యూ మీటింగ్ పెట్టారు. ఆ మీటింగులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, బండా ప్రకాష్ హాజరయ్యారు. రేవంత్ సమీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల హాజరును ఎవ్వరూ ఊహించలేదు. కొద్దిసేపు కూర్చున్న సారయ్య తర్వాత అక్కడినుండి వెళ్ళిపోయి పక్కనే ఉన్న మరో గదిలో చాలాసేపు వేం నరేందర్ రెడ్డితో మాట్లాడుకున్నారు. వేం నరేందర్ రెడ్డి ఎవరంటే రేవంత్ కు అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారుడు. మామూలుగా అయితే ముఖ్యమంత్రి పెట్టే రివ్యూ మీటింగులకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకారు. కానీ వరంగల్‌లో ఏకంగా ఇద్దరు ఎమ్మెల్సీలు హాజరై సీఎం సన్నిహితుడితో చర్చలు జరపడం గులాబీ పార్టీలో కలకలం సృష్టిస్తోంది.

**సీఎం వ్యూహంలో భాగమేనా..?**

ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఇద్దరు రేవంత్ రివ్యూ మీటింగుకు హాజరయ్యారంటే వెనుక ఏదో జరుగుతోందన్న విషయం అర్థమైపోయింది. 40 సీట్లున్న శాసనమండలిలో బీఆర్ఎస్ కు 29 మంది ఉంటే కాంగ్రెస్ కు 6 మంది మాత్రమే ఉన్నారు. ఏ బిల్లు గట్టెక్కాలన్నా బీఆర్ఎస్ అనుకుంటే తప్ప సాధ్యంకాదు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎందుకు సానుకూలంగా ఉంటుంది ? కాబట్టి అసెంబ్లీలో పాసయ్యే బిల్లులను మండలిలో అడ్డుకోవాలన్న టార్గెట్ బీఆర్ఎస్ ది. సో, మండలిలో కూడా బిల్లులు పాసవ్వాలంటే బీఆర్ఎస్ సభ్యులను చీల్చి చెండాల్సిందే అని రేవంత్ డిసైడ్ అయ్యారు. బీఆర్ఎస్ ఎంఎల్సీల్లో సగంమందికి పైగా లాగేస్తేకాని మండలిలో బిల్లులు సజావుగా పాస్ కావు.

## కొత్త చట్టాలతో
# బాధితులకు నష్టం

బార్ కౌన్సిల్‌ను మోడీ మోసం చేశారు

కొత్త చట్టాలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో రిట్ పిటీషన్ వేస్తాం

కొత్త చట్టాలపై తెలంగాణ బీజేపీ ఎంపీలు స్పందించాలి

బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్

నేటి నుంచి అమల్లోకి రానున్న మూడు కొత్త చట్టాలు

2




**విశ్వంభర, హైదరాబాద్ :**

కేంద్ర ప్రభుత్వం మూడు పాత చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో జులై 1 నుంచి మూడు కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకురానుంది. వీటిపై దేశ వ్యాప్తంగా పలు పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ కొత్త చట్టాల అమలును వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. మార్పు అంటే మంచి జరగడం కానీ నష్టం జరగడం కాదన్నారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "2023 ఆగస్టులో చట్టాల మార్పు బిల్లులను పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టింది. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కొత్త చట్టాలపై విస్తృతంగా పరిశీలించి అనేక మంచి సూచనలు చేశారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సూచనలను కేంద్రం పట్టించుకోలేదు. దాదాపు 160 మంది పార్లమెంట్ సభ్యులను బయటకు పంపి బిల్లును కేంద్రం పాస్ చేయించుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ న్యాయవాదులు కొత్త చట్టాలను వ్యతిరేకిస్తున్నారు. కొత్త చట్టాలను రద్దు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి, న్యాయ శాఖ మంత్రులకు లేఖ రాశాను. చట్టాలను ఇంగ్లీష్‌లో..

# ఇదీ రాజకీయ పునరేకీకరణే..

- అప్పుడు ఒప్పు.. ఇప్పుడు తప్పా..?
- నియోజక అభివృద్ధి కోసమే నేను పార్టీ మారాను
- నాడు పార్టీ ఫిరాయించిన వాళ్లు కూడా డెవలప్ మెంట్ కోసమే..
- అప్పుడు ప్రొత్సహించి ఇప్పుడు కోర్టుల్లో కేసులు వేస్తారా..?
- కేసీఆర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ స్ట్రాంగ్ రిప్లై



2

## రాహుల్ గాంధీ 2 లక్షల ఉద్యోగాల భర్తీపై స్పందించాలి

- ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- తెలంగాణ ప్రభుత్వంలో ఎవరు కూడా ఈ అంశంపై స్పందించడం లేదు
- అందుకే రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న
- మాజీ మంత్రి కేటీఆర్

2



## పవన్ కళ్యాణ్ పొత్తు ప్రతిపాదనను బీజేపీ ముందు ఉంచారు

- పార్టీ జాతీయ, రాష్ట్ర నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- బీజేపీతో జనసేన కలిసి నడవడం కొత్తగా తెరపైకి వచ్చిన అంశం కాదు
- తెలంగాణలో బీజేపీ ఎమ్మెల్యేలపై వివక్ష
- నిధులు కేటాయించడం లేదు
- కేంద్రమంత్రి బండి కీలక వ్యాఖ్యలు

2



## విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర

పాతబస్తీ మొదటి మెట్టు మాత్రమే..

తెలంగాణ w వ్యాప్తంగా

ప్రైవేట్‌కు అప్పగింత

విద్యుత్‌పై వచ్చే సబ్సిడీలు అన్నీ రద్దు

కాంగ్రెస్, బీజేపీ కలిసి

చేస్తున్న పన్నాగం

సింగరేణి బొగ్గు గనుల

విషయంలోనూ ఇదే విధానం

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

2



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే ఫిరాయింపులు

- నైతిక విలువలను పాతరేసిన కాంగ్రెస్
- కేసీఆర్‌కు, రేవంత్‌రెడ్డికి పెద్దగా తేడా లేదు
- హామీలు నిలబెట్టుకునే పరిస్థితి కనిపించడం లేదు
- సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2

## డిసెంబరు నాటికి సీపీఐకి వందేళ్లు

- స్థానిక సంస్థలలో పొత్తులు ఉంటే కలిసి పోటీ చేస్తాం
- బీఆర్ఎస్ దెబ్బతిన్న చోట సీపీఐ వైపు..
- కిషన్ రెడ్డివి ప్రధాని మోడీని మించిన అబద్ధాలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావుw

2

మరిన్ని తాజా వార్తల కోసం
స్కాన్
చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 110 | ₹ 132 |
| **స్కిన్** | **స్కిన్‌లెస్** |
| ₹ 191 | ₹ 218 |

# ఇక సెలవు

- * ముగిసిన డీఎస్ అంత్యక్రియలు
- * అధికారిక లాంఛనాలతో నిర్వహించిన ప్రభుత్వం
- * హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- * రాష్ట్ర ఏర్పాటులో డీఎస్ పాత్ర ఎనలేనిది
- * డీఎస్ చివరి కోరిక నెరవేర్చామన్న సీఎం

2



# నమ్మకం లేదు దొర

(మొదటి పేజీ తరువాయి)

అందుకనే రేవంత్ ఆపనిలో ఉన్నట్లు ప్రచారం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగానే బహుశా సారయ్య, బండా రివ్యూ మీటింగుకు హాజరయ్యారనే ప్రచారం పెరిగిపోతోంది. జరుగుతున్నది చూస్తుంటే కేసీయార్ చెబుతున్న మాటలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో చాలామంది నమ్ముతున్నట్లు లేదు. అందుకనే కేసీఆర్ మాట్లాడేది మాట్లాడుతున్నారు పార్టీని వదిలేసే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వదిలేస్తున్నారు. తన మాటలను, హామీలను ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు నమ్మటంలేదంటే ఇదంతా కేసీఆర్ చేసుకున్న స్వయంకృతమనే చెప్పాలి. అధికారంలో ఉన్నంతకాలం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలను దగ్గరకు కూడా రానీయలేదు. ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెత్తుపోకడలకు పోయిన కేసీఆర్ మంత్రులకు కూడా కనీస గౌరవం ఇవ్వలేదు. అలాంటిది ఓడిపోయిన తర్వాత అందరినీ పిలిపించుకుని మాట్లాడి, ధైర్యం చెబితే కేసీఆర్ మాటలను నమ్మేందుకు వీళ్లేమి చిన్నపిల్లలు



కాదుకదా. అందుకనే పిలిపించినప్పుడు వెళ్లి మాట్లాడుతున్నారు, భోజనాలు చేస్తున్నారు, హామీలు తీసుకుంటున్నారు బయటకు వచ్చి పార్టీ మారిపోతున్నారు. కొందరైతే అసలు కేసీఆర్ మీటింగులకు కూడా హాజరుకావటంలేదు. ప్రజాప్రతినిధుల నిర్ణయాలు కేసీఆర్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. కొద్దిరోజుల తర్వాత పార్టీలో ఎంతమంది మిగులుతారో చూడాలి.

**సొంతగూటికి సబితా ఇంద్రారెడ్డి**

మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని మంత్రిగా కొనసాగిన చేవెళ్ల చెల్లెమ్మ.. సబితి ఇంద్రారెడ్డి మళ్లీ సొంతగూటికి చేరబోతుంది అని సోషల్ మీడియా కోడై కూస్తోంది. ఈ ప్రచారాన్ని సబితా సైతం ఖండించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. త్వరలోనే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సబితా కుమారుడు కార్తీక్ రెడ్డికి నామినేటెడ్ పదవి, ఆమెకు మంత్రి పదవి ఇవ్వబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆమె కోసమే విద్యాశాఖ మంత్రి పదవిని రేవంత్ రెడ్డి ఖాళీగా ఉంచారని చలోక్తులు వినిపిస్తున్నాయి. ఆశాఢ మాసానికి ముందే సబితా హస్తం పార్టీలోకి జంప్ అవ్వనున్నారని సమాచారం.

## ఇదీ రాజకీయ పునరేకీకరణే..

**విశ్వంభర, జగిత్యాల:** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ కుమార్ రివర్సులో కేసీఆర్‌కు సమాధానమిచ్చారు. సంజయ్ 2023 ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీచేసి గెలిచారు. ఈమధ్యనే కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. నియోజకవర్గం డెవలప్మెంట్ కోసమే తాను కాంగ్రెస్‌లోకి మారినట్లు సమర్ధించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కారుపార్టీలోకి ఫిరాయించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసమే పార్టీ మారిన విషయాన్ని సంజీవ్ గుర్తుచేశారు. కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాలను బాగా డెవలప్ చేసుకున్నట్లు చెప్పారు. అదే పద్ధతిలో ఇప్పుడు తాను కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీలోకి మారినట్లు స్పష్టంచేశారు. అప్పట్లో ఎమ్మెల్యేలు మారటం సబబే అయితే ఇప్పుడు తాను బీఆర్ఎస్‌లో నుండి కాంగ్రెస్ లోకి మారటం కూడా సబబే కదా అని గట్టిగా రిప్లై ఇచ్చారు.

**అప్పుడు ఒప్పు.. ఇప్పుడు తప్పా..?**

ఎవరు ఏ పార్టీలో నుండి మరోపార్టీలోకి మారినా అంతిమంగా నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయమైనప్పుడు పార్టీ మారటం తప్పెలాగా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. కాబట్టి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై కోర్టులో కేసు వేయటం కాకుండా కేసీఆర్ ముందు సంజయ్ ప్రశ్నకు సమాధానం చెబితే బాగుంటుంది. వాస్తవాలు మాట్లాడుకోవాలంటే ప్రత్యేక తెలంగాణా ఏర్పడిన తర్వాత ఫిరాయింపులకు తెరలేపిందే కేసీఆర్. అవసరానికి ఫిరాయింపులకు పాల్పడిన కేసీఆర్ ఆ తర్వాత అవసరం లేకపోయినా యధేచ్ఛగా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఇతర పార్టీల నుండి నలుగురు ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలను కారుపార్టీలోకి చేర్చుకున్నారంటేనే కేసీఆర్ ఏ స్థాయిలో ఫిరాయింపులకు పాల్పడ్డారో అర్ధమైపోతోంది. ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ తన చర్యలను సమర్ధించుకున్నారు. రాజకీయ పునరేకీకరణలో భాగంగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు తమ పార్టీలో చేరుతున్నట్లు సమర్ధించుకున్నారు. మరిప్పుడు కూడా రాజకీయ పునరేకీకరణలో భాగంగానే బీఆర్ఎస్ ఎంఎల్ఏలు కాంగ్రెస్ లో చేరుతున్నట్లు రేవంత్ చెబుతున్నారు. తాను అధికారంలో ఉన్నపుడు చేసిన పనినే ఇపుడు రేవంత్ చేస్తుంటే కేసీఆర్ తప్పుపట్టడమే కాకుండా తట్టుకోలేకపోతున్నారు. ఇదే పాయింట్ ను సంజయ్ ప్రస్తావించారు. మొత్తంమీద కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలందరు నియోజకవర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లో చేరుతున్నట్లు చెబితే కేసీఆర్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. అందుకనే సంజయ్ కాంగ్రెస్ లో చేరికపై గట్టిగా సమర్ధించున్నారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు.

## డిసెంబరు నాటికి సీపీఐకి వందేళ్లు




**విశ్వంభర, ఖమ్మం :** డిసెంబరు నాటికి సీపీఐ వందేళ్ల వసంతంలోకి అడుగుపెడుతుందని ఆ పార్టీ తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ ఎన్నో అటుపోట్లును చూసిందని తెలిపారు. ఈనాటికి కమ్యూనిస్టుల అవసరం ఉందని ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని కూనంనేని సాంబశివరావు చెప్పారు. కేంద్రంలో ఎన్డీఏ 400 సీట్లు గెలుస్తుందని చెప్పి మోదీ తెల్లముఖం వేశారని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులేనని చెప్పారు. అయోధ్య రామ మందిరం ఉన్న చోట బీజేపీ ఓడిపోయిందని అన్నారు. తాము విద్యార్థి, యువజన సంఘాలను బలోపేతం చేస్తామని, సీపీఐని విస్తృత పరుస్తామని చెప్పారు. స్థానిక సంస్థలలో పొత్తులు ఉంటే కలిసి పోటీ చేస్తామని, లేదంటే ఒంటరిగా బరిలో నిలుస్తామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కమ్యూనిస్టులది స్నేహం అని, తమ కవచాన్ని కాంగ్రెస్ వీడొద్దని అన్నారు. బీఆర్ఎస్ దెబ్బతిన్న చోట సీపీఐ వైపు చూస్తున్నారని, ప్రత్యామ్నాయ బలమైన పార్టీగా సీపీఐ ఉందని చెప్పారు. సింగరేణి తెలంగాణ సంపద అని అన్నారు. కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధాని మోదీని మించి అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు.

## అడ్మిషన్ల గడువు పొడిగింపు

### ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అనుమతి

### జూలై 31 వరకు గడువు పెంపు

విశ్వంభర, హైదరాబాద్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం గడువు తేదీని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. జూలై 31 వరకు ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందేందుకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించింది.జూన్ 28న పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు రిలీజ్ కావడంతో పాస్ అయిన విద్యార్థులకు అవకాశం ఇచ్చేందుకు ఈ గడువు తేదీని పొడిగించినట్లు బోర్డు వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలలో ఇంటర్ ఫస్టియర్ జనరల్,ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రక్రియ కొనసాగుతుంది. పదో తరగతి గ్రేడ్, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు చేస్తారు. ఇంటర్ అడ్మిషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డ్ విద్యార్థులకు సూచించింది. బోర్డు గుర్తింపు ఉన్న కాలేజీల్లో మాత్రమే చేరాలని తెలిపింది. గుర్తింపు పొందిన కళాశాల వివరాలను ఇంటర్ బోర్డు వెబ్ సైట్ లో ఉంచింది. వివరాలను చెక్ చేసుకుని అడ్మిషన్లు పొందాలని బోర్డు సూచించింది.



## కొత్త చట్టాలతో బాధితులకు నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టాలని రాజ్యంగంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు ఇండియన్ పీనల్ కోడ్‌కు భారతీయ న్యాయ సంహిత, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కు భారతీయ నాగరిక సురక్ష సంహిత, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ కి భారతీయ సాక్ష్య అధినయమ్ అనే పేర్లు పెట్టారు. కొత్త చట్టాలకు హిందీ, సంస్కృతంలో పేర్లు పెట్టారు. ఇవి దక్షిణ భారత రాష్ట్రాల భాషకు వ్యతిరేకంగా ఉన్నాయి" అని వినోద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చట్టాల మార్పులను వాయిదా వేయాలని మోడీని డిమాండ్ చేస్తున్నాం. ఎఫ్ఐఆర్‌ను రిజిస్టర్ చేయకుండా ప్రిలిమినరీ ఎంక్వైరీ చేసే విధంగా కొత్త చట్టం తెచ్చారు. స్టేషన్ బెయిల్‌ను స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ దుర్వినియోగం చేస్తున్నారు. బాధితుడు హింసకు గురి అవుతున్నారు. దేశ న్యాయ వ్యవస్థను కేంద్రం నిర్వీర్యం చేస్తుంది. కొత్త చట్టాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతంగా మారాయి. చేతికి బేడీలు వేయవద్దని సుప్రీం కోర్టు చెప్పింది.

ఇప్పుడు కొత్త చట్టాల్లో చేతికి బేడీలు వేయాలని వుంది. కొత్త చట్టాల వలన బాధితుడికి అన్యాయం జరుగుతోంది. పోలీస్ కస్టడీకి తీసుకోవడానికి 14 రోజులకు బదులుగా 90 రోజుల వరకు అవకాశం ఇచ్చారు. బార్ కౌన్సిల్‌ను మోడీ మోసం చేశారు. కొత్త చట్టాలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేస్తున్నా. కొత్త చట్టాలపై తెలంగాణ బీజేపీ ఎంపీలు స్పందించాలి" అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

**కేంద్రం తీసుకురానున్న మూడు కొత్త చట్టాలు:**

మూడు కొత్త చట్టాలకు గతేడాది డిసెంబర్ 21న పార్లమెంట్ ఆమోదం లభించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25న ఆమోదం తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన మూడు ఒకే విధమైన నోటిఫికేషన్ల ప్రకారం, కొత్త చట్టాల నిబంధనలు జూలై 1 నుంచి అమల్లోకి వస్తాయి. బ్రిటీష్ వలస పాలన నాటి చట్టాల స్థానంలో కొత్తగా కేంద్ర ప్రభుత్వం నేర న్యాయ చట్టాలను తీసుకొస్తున్నట్టు తెలిపింది.

ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 ప్లేస్ లో భారతీయ సాక్ష్య అధినయమ్ 2023 చట్టాలు నేటి అర్ధరాత్రి (2024 జులై 1) నుంచి అమలులోకి రానున్నాయి. జీరో ఎఫ్ఆర్, ఆన్ లైన్ లో పోలీసు ఫిర్యాదు, ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగిన ప్రదేశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించడం వంటి కీలక అంశాలను ఈ కొత్త చట్టాల్లో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండానే ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసేందుకు వీలు కలగనున్నది. ఇప్పటికే పోలీసులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు ట్రైనింగ్ ఇచ్చారు.

## ఇక సెలవు



**విశ్వంభర, నిజామాబాద్ :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పీసీసీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) అంత్యక్రియలు ముగిశాయి. నిజామాబాద్ పట్టణంలోని శ్మశాన వాటికలో ఆదివారం మధ్యాహ్నం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. డీఎస్ పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. డీఎస్ చిన్న కుమారుడు, బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, కుటుంబ సభ్యులు, రాజకీయంగా నాయకులు, అభిమానులు అంత్యక్రియలకు హాజరయ్యారు. డీఎస్‌ను కడసారి చూసుకునేందుకు అభిమానులు, కార్యకర్తలు, బంధువుల భారీగా తరలివచ్చారు. అంతకుముందు నిజామాబాద్ లోని డీఎస్ నివాసానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

**రాష్ట్ర ఏర్పాటులో డీఎస్ పాత్ర ఎనలేనిది : సీఎం రేవంత్**

డీఎస్‌కు నివాళులర్పించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో డీఎస్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. గాంధీ కుటుంబానికి ఆత్మీయుడుగా డీఎస్ గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని సోనియాగాంధీకి వివరించారన్నారు. దీంతో కరీంనగర్‌లో సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటుకు సమ్మతించారని సీఎం తెలిపారు. సోనియా గాంధీతో డీఎస్‌కు ఉన్న అనుబంధం కారణంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం అయిందని చెప్పుకొచ్చారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి డీఎస్ కృషి చేశారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఆయన పార్టీకి దూరమైనా.. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఎదురు పడినప్పుడు సోనియా గాంధీ, ఆయనను ఆత్మీయంగా పలకరించేవారని సీఎం తెలిపారు. పార్టీలో లేకపోయినా.. డీఎస్ మనవాడు అని సోనియా గాంధీ అన్నారని, ఆ సమయంలోనే మళ్ళీ పార్టీలో చేరతానని ఆయన చెప్పారని వెల్లడించారు. తాను చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా కప్పాలని మాత్రమే డీఎస్ కోరుకున్నారని, అందుకే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసినట్లు సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు ఆయన ఇంటికి వెళ్లి పార్థివదేహంపై కాంగ్రెస్ జెండా కప్పారని, ఆయన చివరి కోరిక నెరవేర్చామని రేవంత్ అన్నారు.

### రాహుల్ గాంధీ 2 లక్షల

## ఉద్యోగాల భర్తీపై స్పందించాలి

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీపైన ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ వైఖరిని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎన్నికల ముందు స్వయంగా తెలంగాణలోని యువతను నిరుద్యోగులను కలిసి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు అన్ని ప్రధాన పత్రికల్లో పెద్ద ఎత్తున జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రకటనలను సైతం విడుదల చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ప్రకటనల్లో తేదీలతో సహా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే 7 నెలల సమయం గడిచిపోయిందని కానీ ఒక్క కొత్త ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ జారీ కాలేదని, అన్నిటికన్నా ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 10 నోటిఫికేషన్ తేదీల గడువు ముగిసిపోయిందన్నారు. ఇప్పటికే 7 నెలల కాలం గడిచిపోయిందని మరి మిగిలిన ఐదు నెలల కాలంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ విధంగా జారీ చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన నాయకులు కానీ తెలంగాణ ప్రభుత్వం కానీ ఈ ఉద్యోగాల భర్తీ విషయంలో బాధ్యత తీసుకొని స్పందించకపోవడం వల్లనే రాహుల్ గాంధీని ఈ విషయంలో ప్రశ్నిస్తున్నట్లు తెలిపిన కేటీఆర్, ఈ అంశం పైన రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్ పొత్తు ప్రతిపాదనను బీజేపీ ముందు ఉంచారు

**విశ్వంభర, కరీంనగర్:** తెలంగాణలో బీజేపీతో కలిసి జనసేన కలిసి పని చేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగ ప్రకటన చేశారు. శనివారం ఆయన కొండగట్టు ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణాలో జనసేన బీజేపీతో కలిసి పనిచేస్తుంది అనడం ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన బండి... పవన్ కళ్యాణ్ తన ప్రతిపాదనను బీజేపీ ముందు ఉంచారని అన్నారు. పార్టీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు, పార్టీలోని ఇతర నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే తెలంగాణలో బీజేపీతో జనసేన కలిసి నడవడం కొత్తగా తెరపైకి వచ్చిన అంశం కాదు. ఆయన బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటి నుంచీ.. తెలంగాణలో పోటీ చేయనప్పుడు కూడా మద్దతుగా నిలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా తెలంగాణలోని 8 స్థానాల్లో జనసేన పోటీ చేసింది. అయితే ఒక్క సీటు కూడా సంపాదించుకోలేదు. ఇప్పుడు ఏపీలో నిలబడిన అన్నిచోట్లా జనసేన విజయబావుటా ఎగరవేసింది. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. తెలంగాణలోనూ పొత్తులోనే వ్యూహాత్మక రాజకీయ అడుగులు వేయాలని జనసేన ప్రణాళికలు రచిస్తోన్నట్టు కనిపిస్తోంది.

**రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలపై వివక్ష...**

నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి వహిస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ శాసనసభ్యులకు నిధులు నిరాకరించడం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తగినన్ని నిధులు కేటాయించడం జరుగుతోందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను కూడా ప్రజలే ఎన్నుకున్నారనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, కేంద్రం కూడా ఇలాగే చేస్తే కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. కేంద్రం కూడా తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తోందని, అందులో భాగంగానే రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు సంప్రదిస్తే వారికి సహకరిస్తున్నామన్నారు. సింగరేణి ప్రైవేటీకరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తప్పుడు సందేశాలను ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే ఫిరాయింపులు

**విశ్వంభర, హైదరాబాద్ :** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సొంత పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే ప్రభుత్వాన్ని నడిపేందుకు ఇతర పార్టీల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ మోసపూరిత పార్టీలేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల పూర్తిగా విశ్వాసం కోల్పోయారని ఆయన అన్నారు. ఇతర పార్టీల గుర్తులపై గెలిచిన వారిని పార్టీలో చేర్చుకుంటూ.. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి చట్టాలను పాతరేసేలా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన కేసీఆర్‌కు.. రేవంత్‌రెడ్డికి పెద్దగా తేడా ఏమి లేదంటూ కిషన్‌రెడ్డి విమర్శించారు.

## విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర

**విశ్వంభర, హైదరాబాద్ :** విద్యుత్ బిల్లుల వసూలు బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా పాతబస్తీలో అమలు చేస్తామన్నారని గుర్తు చేశారు. అయితే, ఈ విషయం ఇక్కడితో ఆగదని, తెలంగాణ వ్యాప్తంగానూ అమలు చేస్తారని చెప్పారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు ఇది తొలి మెట్టని జగదీశ్ రెడ్డి అన్నారు. అన్ని సబ్సిడీలు రద్దవుతాయని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ తాము అంగీకరించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కను సన్నల్లోనే కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకుందని చెప్పారు. పాతబస్తీలో 45 శాతం బిల్లులు వసూలు అనేది పూర్తిగా అవాస్తవమని జగదీశ్ రెడ్డి తెలిపారు. పాతబస్తీతో పాటు తెలంగాణ వ్యాప్తంగా 98 శాతం వరకు విద్యుత్ బిల్లులు వసూలు అవుతాయని చెప్పారు. సింగరేణి బొగ్గు గనుల విషయంలోనూ కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని అన్నారు. విద్యుత్ విషయంలో అదే జరగనుందని, తాము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. ప్రభుత్వమే చేయలేని పనిని ప్రైవేట్ వాళ్లు చేస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు.



AADHYA Clinic & Pharmacy
Quality everybody can rely
FOR TRADE ENQUIRIES / FRANCHISE OUTLET
CALL US ON +91 91006 41118
Our Branches at :
Jillelguda (Meerpet) | Beerappagadda (Uppal)
Warasiguda (Secunderabad) | Hastinapuram (B.N. Reddy)
HAPPY DOCTOR'S DAY
JULY 1st 2024

SHALINI Women & Children's HOSPITALS
PROTECTING THE PRECIOUS
CHAITANYAPURI
Coming shortly
Wishes all the Doctor's
HAPPY DOCTOR'S DAY
1st July 2024
We would like to say THANK YOU for your commitment to healing and the difference you make in our Community every day.
H.No. 13-105/1, Plot No. 5, Hanuman Nagar, Metro Pillar No. 1555,
Pochamma Mysamma Temple Lane, Chaitanyapuri, Hyderabad.

Srihitha Hospitals
HAPPY Doctors' Day
We would like to say THANK YOU for your commitment to healing and the difference you make in our Community every day.
# 13-17-87/NR, Opp.Pulla Reddy Sweet House, Beside Malabar Gold,
Metro Pillor No. 1553, Chitanyapuri, Dilsukhnagar, Hyderabad - 500 060. Telangana.
Help line :9988537555 ✆ : 040-24067555, 24068555

SAI VENKATESHWARA Multi Speciality Hospital
Dr. R. Venugopal
MBBS, D.A.(Osm),
F.C.G.P., M.H.Sc. (Diab)
Family Physician
Anaesthesiologist & Diabetologist.
HAPPY DOCTORS' DAY
1st July 2024
GENESIS FERTILITY & LAPAROSCOPY CENTRE Life begins here...
Dr. R. Narmada Venugopal
MD (OBG) (Osm) FRCOG (UK),
DFRSH, PGCertME, CESR(UK)
Consultant Fertility Specialist & Gynaecologist
(Accredited by British Fertility Society, UK)
Mob: +91 88855 52910
Email: rvnarmada@gmail.com
D.No. 10-1-80/1/2, Nagarjuna Sagar Main Road, Near karmanghat 'X' Road, Hyderabad.
Email: saivenkateshwarahospital@gmail.com
# No. 11-13-884, Plot No.21/A, Beside Paradise Hotel, 3rd Floor, Mebaz Building, Green Hills Colony, Kothapet, Hyderabad - 500036.

Dr. Chaitanya's Advanced Pain Clinic
విపరీతమైన మోకాలి నొప్పి వేధిస్తుందా?
ఆపరేషన్ లేకుండా అత్యాధునిక పరికరాలను ఉపయోగించి చిన్న సూదితో చికిత్స
Dr. Chaitanya Komrewar
MBBS DNB
(Anaesthesia and Critical Care)
FIPM, (Interventional Pain Specialist)
HAPPY Doctors' DAY JULY 01
"We would like to say THANK YOU for your commitment to healing and the difference you make in our Community every day."
For Appointment: 7059245678

SOLIS EYE CARE HOSPITALS
(A Group of SVK Systems Inc.,USA)
NABH
HAPPY DOCTOR'S Day
1st July 2024
Thanks for your Exceptional Service
Our Branches
ECIL X Roads | Malkajgiri | Sainikpuri
9515999405 9515999414 9515999408

Dr. Swarupa Diagnostic Services
డా॥ స్వరూప డయగ్నస్టిక్స్ సర్వీస్
HAPPY DOCTOR'S DAY
D.No. 13-2-91, Beside Sri Sainagar Park, Sainagar Colony,
Chaitanyapuri, opp. Metro Pillar No. A1565, Hyderabad - 60.
Cell: 9393077700, Phone: 040-24144844

ADITHRI Dental
& Maxillofacial Surgery Centre
IMPLANTS-LASER-COSMETIC-FACE SURGERY
HAPPY DOCTOR'S DAY
JULY 1st 2024
Our Services:
- Oral & Maxillofacial Surgery
- Dental Implant Fixing
- Laser Surgery
- Maxillofacial Trauma
- Dental X-Ray
- Cosmetic / Aesthetic Dentistry
- Crowns and Bridges Fixing
- Flap Surgery
- Wisdom Tooth Extraction
- Bleeding Gums Treatment
Ground Floor, Badam Complex, Chaitanyapuri,
Near Metro Pillar 1560, Hyderabad - 60.

# "అద్వితీయం ప్రాణ దాత సేవాభావం"

ప్రతి వృత్తి దేనికదే సాటి అయినప్పటికీ వైద్య వృత్తి మిగిలిన వాటికి భిన్న-మైనది. మృత్యువు చివర అంచులదాకా వెళ్లిన వారికి ప్రాణం పోసే శక్తి ఈ వృత్తికి ఉంటుంది. అందుకే రోగుల ప్రా-ణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవకు ఈమాత్రం గు-ర్తింపుగా ప్రతి సంవత్స-రము జూలై 1 వ తేదీన డాక్టర్స్ డేని జరుపుకుం-టారు. ప్రాణ ప్రదాతలను గుర్తు పెట్టుకునేందుకు ఈ రోజున డాక్టర్లందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో చల్లగా ఉండాలని దేవుని ప్రార్థించి శుభాకాంక్షలు తెలియజేస్తారు. అలా తెలియజేసేందుకు సంవత్సరములో ఒకరోజు కేటాయించ బడింది.

- బీసీ రాయ్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా
- నేడు వైద్యుల దినోత్సవం

బెంగాల్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా పనిచేసిన బిధాన్ రాయ్.. రాష్ట్రంలో అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. జాధవ్‌పూర్ టీబీ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ ఆస్పత్రి, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ తదితర ప్రతిష్టాత్మక సంస్థలన్నీ ఆయన హయాంలో పురుడు పోసుకున్నవే. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.



కలకత్తా నగరానికి మేయర్ (193133)గానూ బిధాన్ రాయ్ పని చేశారు. స్థానిక పరిపాలనలో కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్స్‌లర్(194244)గా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు చైర్మన్ (1939)గా, ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గానూ ఆయన విశేష సేవలు అందించారు. 1882 జులై 1న జన్మించిన బిధాన్ రాయ్ 1962లో అదే రోజున (జులై 1) మరణించడం గమనార్హం.

1933 లో జార్జియలోని విండార్‌లో మార్చి 30న తొలి డాక్టర్స్ డేని పాటించారు. డా.చార్లెస్ బీ ఆల్మండ్ భార్య బ్రౌన్ ఆల్మండ్ వైద్యుల గౌరవార్ధము ఒక రోజును కేటాయించాలని నిర్ణయించింది. గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన వైద్యులకు పూలతో నివాళులర్పించడం ద్వారా తొలి డాక్టర్స్ డే ఉత్సవం జరిపారు. యునైటెడ్ స్టేట్స్ లో ప్రతినిధుల సభ డాక్టర్స్ డే పాటిస్తూ 1958 మార్చి 30 వ తేదీన తీర్మానం చేసింది. 1990 లో నేషనల్ డాక్టర్స్ డే పాటించాల్సిందిగా చట్టాన్ని ప్రవేశ పెట్టారు. 1990 అక్టోబర్ 30న అధ్యక్షుడు జార్జి బుష్ మార్చి 30 న 'నేషనల్ డాక్టర్స్ డే' గా పేర్కొంటూ చట్టంపై సంతకాలు చేశాడు.

మన భారత దేశములో ప్రతియేటా జూలై 1న నేషనల్ డాక్టర్స్ డేని నిర్వహిస్తున్నాము. ప్రముఖ వైద్యుడు డా. బీసీ రాయ్ గౌరవార్ధం ఈ రోజును నిర్ణయించారు. రాయ్ 1882 జూలై 01 న జన్మించినారు. మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించిన ఆ మహా మహుని జన్మదిన వేడుకలే డాక్టర్స్ డే ఉత్సవాలుగా జరుపుతున్నాము. ఆయన పుట్టినరోజు .. మరణించిన రోజు ఒక్కరోజే .. అదే జూలై 1వ తేదీ. 1962 జూలై 1వ తేదీన మృతి చెందారు.

డాక్టర్ బీసీరాయ్ 1882 వ సంవత్సరం జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం ,పాట్నా జిల్లాలోని బకిమ్ పూర్‌లో జన్మించారు. ఆయన పూర్తి పేరు బిధాన చంద్ర రాయ్. తండ్రి ప్రకాశ్ చంద్ర ఎక్సైజ్ ఇనస్పెక్టర్. బి.సి .రాయ్ తోబుట్టువులు ఐదుగురు. తన 14వ యేట నే తల్లిని కోల్పోయారు. అవివాహితుడైన బి.సి.రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఓ ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు అంకితం చేసారు .

బిధాన చంద్ర రాయ్ 190911 మధ్య కాలంలో ఇంగ్లండ్ లోని సెంట్ బెర్త్ లోమో కాలేజీ లో M.R.C.P మరియు F.R.C.S అనే డిగ్రీలు పొందడానికి చదువు కొనసాగించి, 1911 లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, కోల్ కతా మెడికల్ కాలేజీలో కొంతకాలం అధ్యాపకుడిగా పనిచేసారు. ఆయన నజాదవ్ పూర్ టి.బి.హాస్పిటల్, ఆర్.జి.ఖార్ మెడికల్ కాలేజీ, కమలా నెహ్రూ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూట్ , చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ మొదలైన సంస్థలు నెలకొల్పారు.1926 లో ప్రత్యేకంగా మహిళల కోసం, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ అనే వైద్య శాలను ఏర్పాటు చేసారు. మహిళలకు నర్సింగ్ శిక్షణ కోసం ఒక శిక్షణా సంస్థనూ ఏర్పాటు చేసారు. రాయ్ మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యులలో ఒకరు. దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వైద్య మండలి సభ్యులుగా కూడా ఆయన ఉన్నారు.



1925 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. బారక్ పూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్" గా పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీని ఓడించారు..192228 ల మధ్య కాలంలో కోల్ కతా మెడికల్ జర్నల్ కు సంపాదకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. 1928 లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులైనారు. కోల్ కతా నగరానికి మేయర్ గా ఎన్నికైనారు. 1942 లో కోల్ కతా విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా, 1943 లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షులుగా నియమింప బడ్డారు. విద్య, వైద్య రంగాలలో ఆయన సేవలకు 1944 లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయ బడింది. 1948 జనవరి 13 న పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి పదవిని చేపట్టారు.1961 లో ఫిబ్రవరి 4 న ఆయనను భారత రత్న వరించింది. రాయ్ జయంతి రోజైన జూలై ఒకటినే వర్ధంతి కూడా కావడం విశేషమైనందున ఆయన స్మారకార్థం ప్రతీ ఏడూ జూలై ఒకటవ తేదీన వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 1962 లో ప్రకటించింది. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి 1976 నుంచి డాక్టర్ బి.సి.రాయ్ పేరు మీద అవార్డులను ప్రధానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్ధులకు ఆదర్శప్రాయులు డా.బి.సి.రాయ్.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. నిబద్ధత, త్యాగ నిరతి వైద్యులకు ఉండాలి. తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కకు పెట్టేసి తెల్లకోటుకే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎదుటి వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి తపన పడేవారే నిజమైన వైద్యులు. మానవ సేవే మాధవ సేవ అన్నట్లు సాగే వైద్య వృత్తిలో ఎంతగా సేవా నిరతి కలిగి ఉంటే అంతటి గొప్పవ్యక్తిగా గుర్తింపు. డాక్టర్లకు సహనము , ఓర్పు, సేవానిరతి, దయ ఉండాలి.

వైద్యుడు ఎల్లప్పుడు అన్నివేలలా రోగులకు అందుబాటులో ఉండాలి. ఏ అత్యవసర పరిస్థితిలోనైనా తనకు వైద్యం చేసే డాక్టర్ అందుబాటులో ఉన్నాడన్న , ఉంటాడన్న నమ్మకము రోగికి కలిగేటట్లు వైద్యులు మెలగాలి. తను చేస్తున్న వృత్తి మీద వైద్యులకు అభిరుచి, నమ్మకము ఉండాలి. ఏదో జీవనోపాధి కోసం పనిచేయకూడదు. తను చేస్తున్న పనికి ఒక క్రమబద్ధత ఉండాలి. నిర్దిష్ట మైన సమయ సారిణి ఉండాలి. ప్రతి డాక్టరూ ఎల్లప్పుడు రోగికి మంచి చేయాలనే ఆలోచించాలి. ఫీజు తీసుకున్నా, తీసుకోకపోయినా తను చేసే సేవ ఒకేలా ఉండాలి. రోగికి, వైద్యునికి మధ్య నమ్మకం అనే బంధము ఉండాలి.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఖాయం .!

**అధిష్టానం కేటాయించే యోచనలో ఉన్నట్టు సమాచారం**

నల్గొండ జిల్లా పోరాటాల ఖిల్లా నాటి నుంచి నేటి వరకు తెగింపునకు పెట్టింది పేరు.. అక్కడ రాజకీయాలు కూడా అంతే.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పది సంవత్సారాల తరవాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలు కోసం చర్యలు చేపడుతుంది. ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన మంత్రుల పదవులను కొంతమేరకు కేటాయించింది. మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మిగిలిన మంత్రి పదవులను ఎవరికీ కేటాయించాలో అధిష్టానం ఆలోచనలో పడింది. ఇదంతా ఒక ఎత్తు అయితే పార్టీలో మొదటి నుంచి ఆర్థికంగా, రాజకీయ బలం, ప్రజాబలం, దేనికి వెనుకాడని పవర్ ఫుల్ పర్సన్‌గా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం పావులు కదుపుతున్నారు. 2018 లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి 2022లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలోచేరి మునుగోడు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి సొంత గూటికి చేరుకొని పట్టుబట్టి మళ్ళీ మునుగోడు నుంచి పోటీ చేసి అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నారు. గెలుపొందిన నాటి నుంచే మంత్రి పదవులలో స్థానం కోసం ఎంతోగానో ఆశ పడ్డారు ఎదురు చూస్తున్నారు. మొదటి జాబితాలో కేటాయించిన 12 మంది మంత్రులును తీసుకోవడం జరిగింది. ఈ లోపే పార్లమెంట్ ఎన్నికల హడావిడిలో పడి దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి దేశ వ్యాప్తంగా జరుగుతున్నా ఎన్నికలలో, రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం దాదాపు రెండున్నర నెలలు పార్టీ బలోపేతం కోసం, అధికారంలోకి రావడానికి తీవ్రంగా కాంగ్రెస్ నేతలు కృషి చేశారు. దేశంలో మరో సారి మోడీ 3.0 అధికారం చేపట్టింది .ఇక ఇప్పుడు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఎన్నికలు,ఎలక్షన్స్ కోడ్స్ ముగిశాయి. ప్రజలకు ఇచ్చిన హామీలు, పూర్తి స్థాయిలో మంత్రి పదవులును కేటాయించడం వంటి అంశాలపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అటు అధిష్టానం కసరత్తులు చేస్తున్నాయి. ఒకసారి ఎంపీగా, ఎమ్మెల్సీ, రెండు సార్లు ఎమ్మెల్యేగా పదవులు చేపట్టిన కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కుతుందా అనే ఆలోచన మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, జిల్లాలో ఉన్న ఆయన అభిమానులలో ఆతృత మొదలైంది. తన అన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేబినెట్ లో ఉన్నప్పటికీ వారి రాజకీయ అండదండలు ఉన్న అటు రాష్ట్రంలో ఇటు జిల్లాలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన సొంత వ్యక్తిగత చరిష్మా తో ఒక ప్రజాబలం ఉన్నరాజకీయ నాయకుడిగా ఎదిగి, నిత్యం ప్రజల్లో ఉంటూ ఎక్కడ ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ ముందుకు వెళ్లే తత్త్వం.. రాష్ట్ర వ్యాప్తంగా తన అభిమానాన్ని సొంతం చేసుకుంది. నల్గొండ జిల్లా లో ఎంపీగా, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి జిల్లా వ్యాప్తంగా బలమైన పట్టు ఉన్న నేతగా ఎదిగిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి బాధ్యతలు అప్పజెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును తన భుజాలపై వేసుకొని త్యధిక మెజార్టీతో గెలిపించిన రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయమని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు సమావేశంలో రాజగోపాల్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలో మంత్రి పదవి ప్రస్తావన చర్చలు, హామీ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన అభిమానులు, ప్రజలు అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరుతుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హోంశాఖ మంత్రి అవుతున్నాడని జనం ఎదురుచూస్తున్నారు. ఏం జరగబోతుంది ఏం జరగనుంది మంత్రి పదవి వస్తుందా రాదా అనే చర్చ ప్రజల్లో నడుస్తుంది. నిబంధనలు సూత్రాలు అనుకుంటూ కాకుండా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయం అని విశ్లేషకులు అంటుండగా, సామాజిక సమీకరణాలు అడ్డు పడుతున్నాయని కొందరు అంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్‌లో అన్ని జరిగే అవకాశాలు ఉన్నాయి. కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి కావడం ఖాయం అని జనం అంటున్నారు. ఏమి జరుగుతుందో కొన్ని రోజులు ఎదురు చూడవలసిందే..





- ఏలే మహేష్
V3 న్యూస్,
సినియర్ కరెస్పాండెంట్
ఫోన్: 9705646377

# యువతకు నిజంగా రాజకీయాల్లోకి రావాలని ఉందా. ?

ఇటీవలి ఎన్నికల తరువాత ఒక కొత్త ట్రెండ్ మొదలైంది. ట్రెండ్ పాతదేగాని వస్తున్న కొత్తతరం యువత కాబట్టి కొత్త పరిస్థితుల్లో వస్తామనుకుంటున్నారు కాబట్టి కొత్త ట్రెండ్ అంటున్నాము.

ఈ కొత్తతరంకు సెల్ ఫోన్ తెలుసు. సోషల్ మీడియా తెలుసు. వాట్సాప్, ఫేస్ బుక్, ట్విటర్ ఎక్స్, ఇన్స్టాగ్రాం తెలుసు. యూట్యూబ్ లు తెలుసు. యూ ట్యూబ్ చానల్స్ పెట్టడం తెలుసు. ప్రెస్ మీట్లు పెట్టడం, పత్రికా ప్రకటనలివ్వడం తెలుసు. ఆన్ లైన్ పత్రికలు ప్రింట్ డిషన్ లేకుండానే తీసుకు రావడం తెలుసు. కొందరికి సందర్భానుసారంగా విరాళాలు వసూలు చేయడం తెలుసు.

కొందరికి భూతగవులు పరిష్కరించి పర్సెంటేజీ సంపాదించడం తెలుసు. కొందరికి రియల్ ఎస్టేట్ వ్యాపారం, దాని లాభాలు రిస్కులు తెలుసు.



**శక్తిగా మారడానికి సిద్ధంగా ఉన్నారా?**

విద్యావంతులు, నిరుద్యోగులు, ఏ పని చేయకుండా తిరిగేవాళ్లుకూడా రాజకీయాల్లో దూరాలి. అధికారంలోకి రావాలి. పేరు ప్రఖ్యాతులు, డబ్బు ఆస్తులు సంపాదించాలి అనుకునేవాళ్లు కూడా రాజకీయాల్లో దూరుతా. పార్టీ పెడతా! మీరు మాకు సలహా లివ్వాలి అంటూ అడిగే వాళ్లుకూడా ఉంటారు. కొందరు చిత్త శుద్ధితో రాజకీయాల ద్వారా ఎంతో కొంత చేయాలి. చేయవచ్చు అనుకునే వాళ్లుంటారు. అలాంటి అందరి కోసం సూచనలు చెప్పే ముందు ఏ పరిస్థితుల సామాజిక రాజకీయ నేపథ్యంలో యువత ఇలా ఆలోచిస్తున్నదో తెలుసుకేవాలి.

1980 నుండి రాజకీయ సామాజిక పరిణామాలు మూడు నాలుగు పాయలుగా మహానదులుగా సాగుతూ వస్తున్నాయి. జనతాపార్టీ ఓడిపోయి తిరిగి ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బిజేపీ రామ జన్మ భూమి అంటూ ప్చారం చేసి హిందూత్వ సెంటుమెంటుతో బలమైన పార్టీగా ఎదిగింది. వరుసగా నేడు మూడోసారి అధికారంలోకి వచ్చింది. జనతా పార్టీ జనతా దళ్ గా మారి అధికారంలోకి వచ్చి మండల్ బీసీ రిజర్వేషన్లు పెట్టి అధికారం దిగిపోయింది. బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రామ నామంతో బీసీలను కూడా తనవైపు తిప్పుకొని బిజేపీ విజయయాత్ర సాగుతున్నది. రాష్ట్రంలో నక్సలైట్ల ఉద్యమాలు, నక్సలైట్లే దేశ భక్తులంటూ తెలుగు దేశం పార్టీ యువతను ఆకట్టుకొని అధికారంలోకి వస్తూ వున్నది. 1990 నుండి ప్రపంచీకరణ మొదలైంది. మరోవైపు బహుజన సమాజ్ పార్టీతో బహుజన రాజకీయాలు వేగం పుంజుకున్నాయి.

**శూన్యం ఒకరోజులో ఏర్పడలేదు.**

1992 నాటికి మండల్ అనుకూల వ్యతిరేక ఉద్యమాలు చల్లారాయి. బీయసిపీ ముందుకు వచ్చింది. 1993 నాటికి నక్సలైట్ల ఉద్యమం యువతరాన్ని ఆకర్షించే శక్తి కోల్పోయింది. వామ పక్షాలుయువతను ఆకట్టుకోలేకపోయాయి. ఎంసెట్ పరీక్షలు, పరీక్షల మీద పరీక్షలు, సాఫ్ట్ వేర్ అవకాశాలవిస్తరణ, మరో వైపు సెమీ విద్యావంతులు ఉపాధికోసం లక్షలాదిమంది గల్ఫ్ బాట పట్టడం . 1996 తరువాత బీయస్పీ ఉత్తేజం నీరు కారడం, అదే సమయంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం వేగం పుంజుకుంది. మధ్యలో ప్రజారాజ్యం పార్టీ ఒక ఆట ఆడి దిగిపోయింది. 2024 ఎన్నికల నాటికి 40 ఏళ్లుగా కొనసాగుతూ వస్తున్న బిజేపీ హిందూత్వ రామనామ జపాల మత్తు దిగి పోయింది. నలభయి ఏళ్ల పాటు నిరుద్యోగం , వంటి అంశాలు పక్కదారి పట్టించడంలో బిజేపీ హిందూత్వ ఘన విజయం సాధించాయి.

**తలపట్టుకున్న హిందూ యువత**

ఒకటి రెండు తరాలు గడిచిపోయాక, బతుకులు తెల్లయిపోయాక ఇంతకూ మన పిల్లల భవిష్యత్తు ఏమిటి తల్లిదండ్రులు, ఇటు యువత ఆలోచించడం మొదలైంది.

ఇలా ఇపుడు దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఒక సిద్ధాంత శూన్యం ఏర్పడింది. ఒక సామాజిక ఉద్యమాలు లేని శూన్యం ఏర్పడింది. ఇపుడు వామపక్ష, నక్లైట్ మావోయిస్టు ఉద్యమాలు లేవు. అటు రామనామ జప జప ఉద్యమాలు రంగు వెలిసి పోయాయి. టీవీ సినిమా, సోషల్ మీడియా

సెల్ఫోన్ ఆధారిత విషయాలు విసుగు. అవి బువ్వ పెట్టవు. ఆకలి తీర్చవు. శారీరక శ్రమ చేయడం

ఇచ్చగించదు. దేశంలో యువత శారీరక శ్రమ చేయక ప్రపంచంలో అత్యంత పనికివంగని వారిగా

కొనసాగుతున్నారని ప్పంచ ఆరోగ్య సంసథ వెల్లడించింది.

**మేల్కొంటున్న యువత**

ఈ నేపథ్యంలో రాజకీయాల్లో దూకాలని : ఓ పార్టీ పెట్టేయాలని ఆకాశానికి ఆధారం లేకుండా నిచ్చెన వేయాలని యువతకు ఆలోచనలు కలుగుతున్నాయి. అది వారి తప్పు కాదు. సమాజంలో ఒక శూన్యం ఏర్పడింది.

కోట్లాది మంది విద్యావంతులు, సెమీ విద్యావంతులు కుటుంబ పెద్దలపై ఆధార పడి పరాన్నభుక్కులుగా జీవిస్తున్నారు. వీరి అసంతృప్తిని, ఆశలను, ఆశయాలను వ్యక్తం చేసే వేదిక లేకుండా పోయింది. వ్యక్తిగతంగా ఆ పని చేస్తే పట్టించుకనే దిక్కులేదు. తీరికలేదు.

ఈ దశలో యువతలోని నిర్వీర్యత తొలగించి ఉడుకు రక్తంతో ఉరకలెత్తే ఉద్యామాలు అవసరం.

అవిశాంతియుతంగా సాగడం దేహానికి, దేశానికి మేలు చేస్తుంది. భారత రాజ్యాంగం , ప్రజలహక్కులు తెలియ జేయడంతో ఇది ప్రారంభం కావాలి. అందువల్ల మీ అనుభవం పండిన సూచనలు కావాలి అని అడుగుతున్న యువతరానికి విషయాలకు సూచనలు:


1)మీరు యువతరం మధ్య పని చేసి ఉద్యమాలు నిర్మించవచ్చు. 2) భారత రాజ్యాంగం విశిష్టతను వివరిస్తూ మొదలు పెట్టవచ్చు. 3) భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకం రాసాను. ఓపది వేల కాపీలు అందులో మీ లక్ష్యాలు కూడా చేర్చి అచ్చు వేయించుకొని పంచండి/ అమ్మండి. 4) పైసలు లేక పోతే విరాళాలు సేకరించి అచ్చు వేయండి.

సామాజిక ఉద్యమాలకు రాజకీయాలకు సంఘ సంస్కరణలకు ఇవి అవసరం.

1) చక్కని ప్రసంగాలు / నినాదాలు చేయ గలగడం, రూపొందించడం. 2) ప్రజలను సమీకరించ గలగడం. 3) మనీ సేకరించి గలగడం 4) ధైర్యంగా ముందుకు సాగడం 5) శాంతి భద్రతల సమస్య రాకుండా రాజ్యాంగ పరిధిలో పని చేయడం 6) ప్రజల హృదయాలు గెలుచుకోవడం 7) ఈ సామర్థ్యాలు సాధించుకోవడం. 8) రామరాజ్యం అంటే మరేమిటి కాదు సోషలిజమే! అని చెప్పడం. 9) స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వమే , పరోపకారమే, మనుషులందరు సమానమే అని ఆచరించడమే రామ రాజ్యం/సోషలిజం. అని చాటి చెప్పండి 10) మీరు బౌద్ధ అభిమానులైతే బుద్ధుని పేరిట కూడా ఇలాగే చెప్పండి. మీరు అల్లా అభిమానులైతే అల్లా కోరింది ఇదే అని చెప్పండి.

**ఆర్థిక వనరులు**

రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టులు, వ్యాపారం, పారిశ్రామిక రంగంలో చేయి తిరిగినవారు సామాజిక రాజకీయ, సినమా టీవీ మీడియా రంగాలను ప్రత్యక్షంగా పరోక్షంగా నిర్దేశిస్తున్నారు. కనక వారిలో ఒకరుగా ఎదగడమో వారిలో తమదైన లాబీ తయారు చేసుకోవడమో అవసరం. అపుడు ఆర్థిక బలం కూడా చేకూరుతుంది. ఇది యువతకు తొలి పాఠం. ఇవి తెలుసుకుని తేల్చుకుని ముందుకు వారికే మిగతా పాఠాలు. సెల్ఫోన్లో అడిగినంత, తెలుసుకున్నంత సులభం కాదు ఆచరణ. ఇవి తెలిసినంత మాత్రాన నాయకుడు కాదు. అట్లయితే పాఠం చెప్పే లెక్చరర్లే నాయకులై ఉండేవారు. ఎన్నికల్లలో పోటీ చేసేవారే నాయకులు. ఎన్నకలలో పోటీ చేయకుండా పనిచేసేవారు సామాజిక ఉద్యమకారులు, సంఘ సంస్కర్తలు. ఏ రంగంలో పని చేసినా సమాజానికి మేలే జరుగుతుంది. యువత తమ శక్తి సామర్థ్యాలను సామాజిక మార్పు కోసం సామాజిక న్యాయం కృషి, చేసే వారే నేటి హీరోలు రేపటి తరాలకు వైతాళికులు చరిత్ర నిర్మాతలు.




- బి. ఎస్.రాములు
బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ
ఫోన్ : 8331966987

# 'క్రీడారంగానికి పూర్వ వైభవం'

- రాజకీయ నేతల గుప్పెట్లో క్రీడా సంఘాలు బందీ అయ్యాయి
- క్రీడా సంఘాలను ప్రక్షాళన చేసేలా చర్యలు
- డిప్యూటీ సీఎం పవన్‌కు వినతి పత్రం

**విశ్వంభర, అమరావతి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు కలిశారు. ఏపీ, తెలంగాణ, పంజాబ్, ఢిల్లీకి చెందిన క్రీడాకారులు ఆదివారం ఆయనను కలిశారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కు వివరించారు. క్రీడలతో సంబంధం లేని వారికి క్రీడా సంఘాలు అప్పగించవద్దంటూ వినతి పత్రాన్ని అందించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని రంగాలూ అధోగతి పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడారంగం సైతం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీని అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా చేస్తామన్నారు. అదే దిశగా ధృడ సంకల్పంతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీని అమితంగా ఇష్టపడే మేధావులు, ప్రముఖులు, వాణిజ్యవేత్తలు, క్రీడాకారులు పవన్ కళ్యాణ్ తో వరుస భేటీలు అవుతున్నారు. ఇలా కలిసిన వారిలో ప్రముఖ క్రికెటర్ హనుమ విహారి కూడా ఉన్నారు. రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధికి దోహదపడే అనేక విషయాలను వారు ప్రస్తావించారు.

కొన్ని క్రీడా సంఘాలు రాజకీయ ఉపాధి ఆవాస కేంద్రాలుగా మారిపోయాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వద్ద క్రీడాకారులు వాపోయారు. క్రీడాకారులకు ఇచ్చే సర్టిఫికెట్లు ప్రస్తుతం అంగడి సరుకుగా మారిపోయినట్లు తెలిపారు. ఎటువంటి క్రీడానుభవం లేనివారు క్రీడాకారుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో సీట్లు పొందుతున్నారని పవన్ దృష్టికి తీసుకుని వచ్చారు. క్రీడా సంఘాల్లో రాజకీయ నేతల ప్రమేయం వల్ల క్రీడాకారుల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన చెందారు. తమ బంధువులు, సన్నిహితుల పిల్లలను కొందరు రాజకీయ నేతలు అధికార దర్పంతో ఎంపిక చేయిస్తున్నారని వివరించారు. క్రీడా సంఘాలు బాగుపడితేనే అత్యుత్తమ క్రీడాకారులు తయారవుతారని దానికి సరైన మార్గదర్శనం చేసేవారు అవసరమని క్రీడాకారులు పవన్ కళ్యాణ్ కు విన్నవించారు. క్రీడలతో సంబంధంలేని వారి చేతికి క్రీడా సంఘాలను అప్ప



గించవద్దని వారు ఆవేదన చెందారు. క్రికెట్ లో అనుభవం ఉన్నవారికే క్రికెట్ సంఘం భాద్యతలు అప్పగించాలని, అలాగే కబడ్డీ ఆటపై పట్టు ఉన్నవారికే కబడ్డీ సంఘాన్ని అప్పగించాలని, ఇదే పద్ధతి అన్ని సంఘాలలో అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని సూచించారు. క్రీడా సంఘాలలో జరుగుతున్న కొన్ని విషయాలను క్రీడాకారులు వివరించగా పవన్ కళ్యాణ్ ఆవేదన చెందారు.

**రాజకీయ నేతల గుప్పిట్లో క్రీడా సంఘాలు**

రాజకీయ నేతల గుప్పెట్లో క్రీడా సంఘాలు బందీలయ్యాయని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని అన్ని రంగాలూ అధోగతి పాలయ్యాయని ఆయన విమర్శించారు. ఏపీలో క్రీడారంగం కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలో దారి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టడానికి సీఎం చంద్రబాబు, తను తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారుల సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానన్నారు. ఏపీ ప్రభుత్వం క్రీడా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. క్రీడలకు పూర్వ వైభవాన్ని తప్పకుండా తీసుకువస్తామని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.

**విశ్వ విజేతలకు అభినందనలు**


రెండవ సారి టీ20 ప్రపంచకప్ గెలుచుకుని విశ్వ విజేతగా నిలిచిన భారత జట్టుకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిలబెడుతూ రోహిత్ సేన సాధించిన విజయం చరిత్రలో నిలచిపోతుందన్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తుది పోరులో జట్టు మొత్తం సమష్టిగా రాణించిన తీరు అద్భుతమని కొనియాడారు. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో ఒత్తిడిని జయంచి సగర్వంగా ప్రపంచకప్ సాధించి పెట్టిన భారత క్రికెటర్లకు పేరు పేరునా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. టీమిండియా విజయం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమని... ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రికెట్ లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



## గిరిజనుల వలకు చిక్కిన వింత చేపలు

**విశ్వంభర, ఖమ్మం :** ఇటీవల మత్స్యకారుల వలకు చిక్కుతున్న చేపలు భయపెడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ఎక్కడో ఒక చోట వింత చేపలు వలకు చిక్కుతున్నాయి. అయితే వలకు పెద్ద చేపలు దొరికాయని సంతోషించేలోపే ఆ చేపల గురించి తెలిసి షాక్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాలో గిరిజనుడి వలకు చేపలు చిక్కాయి. కిలో బరువు వుండే ఈ చేప వింతగా, భయం కలిగించేదిగా ఉండటంతో షాక్ అయ్యారు. సముద్రంలో కనిపించే చేపలు ఇక్కడ దొరకడంతో వాటిని గ్రామస్తులు వింతగా చూస్తున్నారు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీచురాజుపల్లి వద్ద ఆకేరులో చేపలు పట్టేందుకు వెళ్లారు బాలాజీ తండా గిరిజనులు. వల విసిరిన గిరిజనులకు సముద్ర జలాల్లో మాత్రం కనిపించే వింత రకం చేపలు లభించాయి. సముద్ర జలాల్లో మాత్రమే తిరిగే ఈ చేపలను అక్వేరియంల్లోనూ పెంచుతారని చెపుతున్నారు. స్థానికంగా వీటిని దెయ్యం చేపలుగా పిలుస్తుండగా, వరదల సమయాన ఆకేరు చెక్ డ్యామ్‌లోకి చేరినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. చేపల రూపాన్ని బట్టి వీటిని దెయ్యం చేపగా కూడా పిలుస్తారు. వాటి చుట్టూ వుండే చేపలను గాయపరచి, చంపి తినడం ఈ చేపలకు అలవాటు. దీని కారణంగా దేశవాళీ చేపలు, ఇతర విలువైన నీటి ప్రాణులకు ప్రమాదమని మత్స్యకారుడు చెబుతున్నారు. ఈ చేప ఉన్నచోట మిగతా చేపలు అంతరించిపోతాయంటున్నారు. ఇతర దేశాలకు చెందిన ఈ చేపను మొదట ఆక్వేరియంలో పెంచేందుకు మనవారు తీసుకొని వచ్చారు. అక్కడ నుంచి దీని సంతతి పెరుగుతూ వస్తోంది.

## రాజాసింగ్ హెచ్చరికలతో కమెడియన్ షో రద్దు



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రముఖ స్టాండప్ కమెడియన్ డేనియల్ ఫెర్నాండెజ్ కామెడీ షో క్యాన్సిల్ అయింది. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరికల నేపథ్యంలో ఈ షో రద్దుచేసుకున్నారు. హైదరాబాద్ లో డేనియల్ ఫెర్నాండెజ్ షో నిర్వహించాలని భావించారు. అంతేకాదు టికెట్లు సైతం విక్రయించారు. అయితే ఇటీవల జైనులను ఉద్దేశించి డేనియల్ ఫెర్నాండెజ్ చేసిన కామెడీ వీడియో వివాదాస్పదంగా మారింది. బక్రీద్ రోజు జైనులు మేకలను కొనుగోలు చేశారని తన షోలో చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ షో కోసం డేనియల్ హైదరాబాద్‌కు వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్ ఇచ్చారు. గతంలో మునావర్ ఫరూఖీ విషయంలో ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని హిందువులు, జైనుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణకు రావాలంటే 50 సార్లు ఆలోచించాలంటూ ఓ వీడియోను రాజాసింగ్ రిలీజ్ చేశారు. ఈ వివాదం నేపథ్యంలో డేనియల్ ఫెర్నాండెజ్ తన షో క్యాన్సిల్ చేసుకున్నారు. కమెడియన్లను రాజాసింగ్ బెదిరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కామిక్ మునావర్ ఫారూఖీ ప్రదర్శనను హైదరాబాద్‌లో రద్దు చేయాలని రాజాసింగ్ హెచ్చరించారు. అయితే గట్టి భద్రతో అప్పటి ప్రభుత్వం మునావర్ షోను నిర్వహించింది. ఈ క్రమంలో మహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ పాసింగ్ చేస్తూ వీడియో రిలీజ్ చేయడం అల్లర్లకు దారి తీసింది.

## సినిమా స్టైల్ లో గంజాయి సప్లై




**విశ్వంభర, శామీర్ పేట్:** పుష్ప మూవీ తరహాలో పనస పళ్ళ చాటున బొలోరో వాహనంలో గంజాయిని తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమహేంద్రవరం నుండి తెలంగాణలోని కరీంనగర్ వైపు ఓ బొలేరో వాహనంలో గంజాయి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో వాహనాల తనిఖీ చేపట్టారు శామీర్ పేట్ పోలీసులు. ఈ క్రమంలో ఓ బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా పోలీసులు ఆశ్చర్యపోయారు. పనసపళ్ళ లోడుతో గంజాయిని తరలిస్తున్నారని పోలీసులు గుర్తించారు. గంజాయి తరలిస్తున్న ఈ బొలేరో వాహనాన్ని అనుసరిస్తున్న మరో కారుతో పాటు 35 కిలోలకు పైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గేదెల సతీష్ , కోరాడ సాయి, బండారు శివకుమార్ లను పోలీసులు పట్టుకున్నారు. అక్కడి నుండి తప్పించుకున్న శివ అనే వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారుగా రూ. 8 లక్షల వరకు ఉండవచ్చని భావిస్తున్నారు .పోలీసుల విచారణలో ఏ1,ఏ2గా ఉన్న సతీష్, సాయిలను ఇద్దరు పాత నేరస్థులుగా పోలీసులు గుర్తించారు. నిందితులను రిమాండుకు తరలించి దర్యాప్తు నమోదుప్తు చేస్తున్నట్లు మేడ్చల్ డీసీపీ పేర్కొన్నారు.

## చినజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ ఛైర్మన్ తోడ్పాటు అభినందనీయం: పీయూష్ గోయెల్



**విశ్వంభర, ముచ్చింతల్ :** ముచ్చింతల్ శ్రీరామ నగరంలో ఉన్న సమతా మూర్తిని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ దర్శించుకున్నారు. అద్భుతమైన క్షేత్రాన్ని తీర్చిదిద్దడంలో శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామీజీ కృషిని , మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావు తోడ్పాటును కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ శంషాబాద్‌లో ఉన్న ముచ్చింతల్ శ్రీరామనగరాన్ని సందర్శించారు. సమతా మూర్తిని ఆయన కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామీ ఆశీస్సులు తీసుకున్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ శంషాబాద్‌లో ఉన్న ముచ్చింతల్ శ్రీరామనగరాన్ని సందర్శించారు. సమతా మూర్తిని ఆయన కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామీ ఆశీస్సులు తీసుకున్నారు. భారతీయతకు , అధ్యాత్మికతకు ఈ క్షేత్రం అద్దం పడుతుందన్నారు. ఈ క్షేత్రాన్ని ప్రధాని మోదీ కూడా దర్శించిన విషయాన్ని గుర్తు చేశారు పీయూష్ గోయెల్ భారతీయతకు , అధ్యాత్మికతకు ఈ క్షేత్రం అద్దం పడుతుందన్నారు. ఈ క్షేత్రాన్ని ప్రధాని మోదీ కూడా దర్శించిన విషయాన్ని గుర్తు చేశారు పీయూష్ గోయెల్ స్వామీజీ ఎంతో శ్రమతో ఈ అధ్యాత్మిక క్షేత్రాన్ని తీర్చిదిద్దారు. మైహోమ్ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావుకు నా శుభాకాంక్షలు. టీవీ9 సంస్థ ఈ క్షేత్రాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించింది. రామానుజ స్వామీజీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. స్వామీజీ ఎంతో శ్రమతో ఈ అధ్యాత్మిక క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

మైహోమ్ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావుకు నా శుభాకాంక్షలు. టీవీ9 సంస్థ ఈ క్షేత్రాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించింది. రామానుజ స్వామీజీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని మంత్రి అన్నారు.

స్వామీజీ ఆశీస్సులతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్న నమ్మకం ఉంది. వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ , సంవృద్ధి భారత్‌గా దేశం మారుతుందని మంత్రి పేర్కొన్నారు. అధ్యాత్మిక క్షేత్రాల పరిరక్షణకు మైహోమ్ సంస్థ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావు చేస్తున్న కృషిని పీయూష్ గోయెల్ కొనియాడారు. స్వామీజీ ఆశీస్సులతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్న నమ్మకం ఉంది. వికసిత్ భారత్ , ఆత్మ నిర్భర్ భారత్ , సంవృద్ధి భారత్‌గా దేశం మారుతుందని మంత్రి పేర్కొన్నారు. అధ్యాత్మిక క్షేత్రాల పరిరక్షణకు మైహోమ్ సంస్థ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావు చేస్తున్న కృషిని పీయూష్ గోయెల్ కొనియాడారు.

## టీఐఎస్ఎస్ నోటీసుల ఉపసంహరణ..


### 115 మంది ఉద్యోగులు తిరిగి విధుల్లోకి..!




**విశ్వంభర, హైదరాబాద్ :** టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ 55 మంది టీచింగ్, 60 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ తొలగింపునకు సంబంధించి నోటీసులను ఉపసంహరించుకుంది. ఎప్పటిలాగే తమ విధుల్లో కొనసాగాలని ఉద్యోగులను కోరింది. సర్క్యులర్ ప్రకారం.. మొత్తం 55 మంది అధ్యాపకులు, 60 మంది బోధనేతర సిబ్బందిని టాటా ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిధుల ప్రోగ్రామ్‌ల కింద నియమించారు. ఆ ఉద్యోగులంతా కచ్చితమైన ప్రోగ్రామ్ వ్యవధితో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉన్నారని టీఐఎస్ఎస్ తెలిపింది. ముంబై, తుల్జాపూర్, హైదరాబాద్, గౌహతిలోని నాలుగు టీఐఎస్ఎస్ క్యాంపస్‌లలోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కాంట్రాక్టులు ముగిశాయి. ఈ నేపథ్యంలోనే టాటా ఎడ్యుకేషన్ ట్రస్ట్‌తో కొనసాగుతున్న చర్చలు ఈ సమస్యను పరిష్కరించడానికి వనరులను టీఐఎస్ఎస్‌కి అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చాయి. టెట్ ప్రాజెక్ట్/ప్రోగ్రామ్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ స్టాఫ్ జీతాల కోసం నిధులు విడుదల చేసేందుకు టెట్ కట్టుబడి ఉందని సర్క్యులర్ పేర్కొంది. సంబంధిత టెట్ ప్రోగ్రామ్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ స్టాఫ్‌ని ఉద్దేశించి 28 జూన్ 2024 నాటి అడ్మిన్/5(1) టెట్‌ఫ్యాకల్టీ అండ్ స్టాఫ్/2024 నంబర్ లేఖను తక్షణమే ఉపసంహరించుకుంది. అనంతరం తొలగించిన ఉద్యోగులను తమ విధుల్లో కొనసాగించాల్సిందిగా అభ్యర్థించింది. ఇన్‌స్టిట్యూట్ ద్వారా టెట్ సపోర్టు గ్రాంట్ అందిన వెంటనే వేతనాలు విడుదల అవుతాయని సర్క్యులర్‌లో పేర్కొంది. గతంలో కాంట్రాక్టులను పునరుద్ధరించకపోవడంతో విద్యార్థి సంఘం, తోటి అధ్యాపకుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. పదేళ్లకు పైగా అనుభవం కలిగిన ఈ అధ్యాపకుల తొలగింపు రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గురుకుల కాలేజీలో బాత్ రూంల బండారం బయటపెట్టిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**విశ్వంభర, హైదరాబాద్ :** గురుకుల కాలేజీలో బాత్ రూమ్ ల బండారం బయటపెట్టారు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్. తెలంగాణలో ఒక గురుకుల జూనియర్ కాలేజీలో బాత్ రూమ్ ల పరిస్థితి యిది ! యిక్కడ ఏ ఒక్క లావేటరీ రూమ్ కు గానీ , బాత్ రూమ్ కు గానీ డోర్స్ లేవు ! వాటర్ ట్యాప్ లు సీల్ వేయబడి ఉన్నాయి... బయట వాటర్ ట్యాంక్ ఉంటుంది గానీ నీళ్ళు రావు ! వీళ్ళ ఉద్ధేశ్యం ఏమంటే స్టూడెంట్స్ ను బహిర్భూమికి బయటకు పంపడం అంటూ వీడియోను షేర్ చేశారు.ఈ విధంగా డోర్లు లేకుండా చేస్తే , నీళ్ళు రాకుండా చేస్తే చచ్చినట్లు విద్యార్థులు చెట్లూ , పుట్టల చాటుకు వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకొంటరు పైన వాటర్ ట్యాంకులకు నీళ్ళు వదలరు ! బయట ఉండే ఒకే ఒక ట్యాంక్ దగ్గర 5వతరగతి నుండి 10వ తరగతి విద్యార్థులూ + ఇంటర్ మీడియట్ విద్యార్థులూ అందరూ సామూహిక స్నానాల కోసం ఎగబడుతరు ! ఆ ట్యాంక్ కు కూడ నీళ్ళు ఎక్కువసేపు వదలరన్నారు. ఇక మెస్ లో భోజన సదుపాయాలు మరీ ఘోరం రెండు పూటలా ఒకటే కర్రీ , ఒకటే సాంబార్ లు ఒడ్డించిన సందర్భాలు కూడా ఉన్నాయంట ! ప్రిన్సిపాల్ ను తల్లిదండ్రులు కలవడానికి అవకాశమే లేదు స్కూల్ కు , హాస్టల్ కు ఉండే డోర్ల దగ్గర ద్వారపాలకులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆపేస్తరు ! లోపలికి అనుమతించరని నిప్పులు చెరిగారు. ఇంకా ఇంటర్మీడియట్ కాలేజికి లెక్చరర్ల నియామకమే జరగలేదంట.. కాలేజి లు మొదలయి దాదాపుగా నెలరోజులయిందని పోస్ట్ పెట్టారు ఆర్ఎస్పీ.






## విదేశాల్లో ఉద్యోగాలు అంటే నమ్మకండి

### సైబర్ నేరాలపై వీసీ సజ్జనార్ ఆసక్తికర ట్వీట్..!

**విశ్వంభర, హైదరాబాద్** : టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారన్న విషయం తెలిసిందే. ప్రజలకు సామాజిక అవగాహన కలిగించేలా ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెడుతుంటారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం సజ్జనార్ ట్విట్టర్ లో పెట్టిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. దీనిలో సైబర్ నేరాలు చేస్తున్నారనే నెపంతో శ్రీలంకలో 137 మంది భారతీయులను శ్రీలంక పోలీసులు అరెస్ట్ చేశారని ఓ పత్రిక ప్రచురించిన కథనాన్ని ఆయన పోస్ట్ చేశారు. దీనిపై విదేశాల్లో ఉద్యోగాలంటే నమ్మకండి. మీ ఉద్యోగ ఆశను అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు ఆసరాగా తీసుకుని నట్టేట ముంచుతున్నారని నిరుద్యోగులను అలర్ట్ చేశారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలిప్పిస్తామని విదేశాలకు తీసుకెళ్లి.. సైబర్ నేరాలు చేయిస్తున్నారని, ఇటీవల కంబోడియాలో నిరుద్యోగ యువత వారి వలలో చిక్కుకుని నరకం చూసిన విషయం బయటకు వచ్చిందని గుర్తుచేశారు. తాజాగా అలాంటి ఘటనలే శ్రీలంకలోనూ జరుగుతున్నాయని, సైబర్ నేరాలు చేస్తున్నారంటూ దాదాపు 137 మంది భారతీయులను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారని తెలియజేశారు. ఉద్యోగాల కోసం దళారులను సంప్రదించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని, వారి మాయమాటల్లో పడి ఇబ్బందులకు గురికావద్దని సూచించారు.

## రేవంత్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకో

### నీకుంది కేవలం 26 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**విశ్వంభర, నర్సంపేట:** సొంత పార్టీలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధిక్కారం పెరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఇవాళ వరంగల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సొంత పార్టీలో మెజారిటీ ఎమ్మెల్యేలు సీఎంకు వ్యతిరేకంగా ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అన్ని బయటపడతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు ఉన్నా ఆరుగురు పార్టీ ఫిరాయించారని ప్రస్తుతం కేసీఆర్ బలం 33గా ఉందన్నారు. అదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేవలం 26 మంది ఎమ్మెల్యే బలం మాత్రమే ఉందని అన్నారు. ఆయన వ్యవహారం నచ్చక సొంత పార్టీలో 38 మంది ఎమ్మెల్యేలు ఆయనను వ్యతిరేకిస్తున్నారని,అందుకే తన బలాన్ని మరింత పెంచుకునేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిధులు, మంత్రి పదువులు, కాంట్రాక్టుల ఆశచూపి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని టచ్ చేసే ముందు పార్టీలో ఉన్న సొంత ఎమ్మెల్యేలే తనను వ్యతిరేకిస్తున్నారో ఒకసారి రేవంత్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.

## యువతి పట్ల అసభ్య ప్రవర్తన ఇద్దరు పోకిరీలపై కేసు నమోదు

**విశ్వంభర, అమీర్ పేట:** రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న యువతి పట్ల ఇద్దరు ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..మధురానగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో నివాసం ఉండే ఓ యువతి తన స్నేహితుడితో కలిసి శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో టీ తాగేందుకు రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లారు. యువతితో కలిసి టీ తాగిన తర్వాత నడుచుకుంటూ వస్తుండగా..మధురానగర్ ఇండోర్ స్టేడియం వద్దకు వచ్చేసరికి ఇద్దరు ఆకతాయిలు బైక్ పై వచ్చారు. యువతిని తాకరాని చోట్ల తాకి పైశా చికానందం పొందారు.పట్టుకునేందుకు ప్రయత్నిం చేలోపు బైక్ పై వేగంతో ఆ ఇద్దరు ఈవ్ టీజర్లు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో తెలంగాణ భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దు

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను అనుతించారు
- స్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలి
- తిరుమలలో మంత్రి పొన్నం ప్రభాకర్



**విశ్వంభర, తిరుమల :** తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన తిరుమల కొండపై మీడియా మాట్లాడారు. ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఉభయ రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి విభజన హామీలపై కేంద్రంపై ఒత్తిడి తేవడానికి కలిసి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కరీంనగర్ జిల్లా కొండగట్టు వచ్చి ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకున్నారు. వారికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇక్కడ కూడా గతంలో తెలంగాణ భక్తులకు కొంత ఇబ్బందులు ఉండేవన్నారు. తెలంగాణ భక్తులు కూడా తెలుగు భక్తులే అన్నారు. గతంలో ప్రజాప్రతినిధుల సిఫాసులకు ఇలాంటి విధానాల అవలంబించారో ప్రస్తుతం కూడా అలాగే చేయాలని కోరారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి , కాబోయే చైర్మన్ ఆలయ ఈవోలకు పొన్నం విజ్ఞప్తి చేశారు. విదేశీ భక్తులను ఆహ్వానిస్తున్నప్పుడు పక్కన తెలంగాణ భక్తులను కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. ఆ ఏడు కొండల వెంకటేశ్వర స్వామిని కోరుతున్న రెండు రాష్ట్రాలు విభజన హామీలు అమలవడంతో పాటు మంచి వర్షాలు, ఆరోగ్యం, పాడి పంటలు సుఖ సంతోషాలతో ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆ భగవంతుడునీ ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ,మంత్రులు , ఎమ్మెల్యేలు,ఎంపీలకు పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీనన్న మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

### మధుయాష్కి గౌడ్

**విశ్వంభర, నిజాంబాద్ :** శ్రీనన్న మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అన్నారు. తనకు అత్యంత ఆత్మీయుడని, తన రాజకీయ గురువు, మెంటర్ శ్రీనన్న అని పేర్కొన్నారు. విదేశాల నుంచి నుంచి వచ్చిన తనకు నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం సోనియాగాంధీని ఒప్పించి, పోటీ చేయించి ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. నిజామాబాద్‌లో జరిగిన డీఎస్ అంత్యక్రియలకు ఆయన హాజరై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేరళ ఎంపీ సురేష్ తదితరుతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. నిజామాబాదుకు మెడికల్ కళాశాల తీసుకొచ్చిన ఘనత శ్రీనన్నదన్నారు. తెలంగాణ, ఏపీలోనే కాకుండా జాతీయస్థాయిలోనూ ఆయన మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ తదితర నాయకులు డి. శ్రీనివాస్ గారి పార్థివదేహానికి నివాళులర్పించారు.

## ఘనంగా నల్ల పోచమ్మ వార్షికోత్సవాలు



**విశ్వంభర, మేడ్చల్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెంటారెడ్డి కాలనీలో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని నెలకొల్పి 9 సంవత్సరాలు పూర్తిచేసుకుని పదవ సంవత్సరంలోకి వెళుతున్న సందర్భంగా అమ్మ వారి వార్షికోత్సవ వేడుకలు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ దానగల్ల యాదగిరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మహా చండీయాగం నిర్వహించారు. యాగంలో దాన గళ్ళ అనిత యాదగిరి దంపతులు, కార్పొరేటర్ చీరాల నరసింహా దంపతులు భక్తిశ్రద్ధలతో చేశారు. చండీ హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరూ అమ్మవారి కృపా కాటాక్షాల కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా ఆలయ కమిటీ చైర్మన్ దానగల యాదగిరి ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, బొమ్మ కళ్యాణ్, సీసా వెంకటేష్, బింగి జంగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, పూలకండ్ల జంగారెడ్డి, కృపాసాగర్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నత్తి జంగమ్మ మైసయ్య, చీరాల జంగయ్య, తదితరులు పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పేద విద్యార్థులకు అండగా ఎన్‌హెచ్‌ఆర్‌సీ అండ్ డబ్ల్యూఈఓ




**విశ్వంభర, వరంగల్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటుందని జాతీయ మానవ హక్కుల స్త్రీ, శిశు ఏంపవర్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మెన్ మహమ్మద్ మొయినొద్దీన్ అన్నారు. ఆర్గనైజేషన్ చైర్మన్ మహమ్మద్ మొయినొద్దీన్ ఆదేశానుసారం గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ ఆరెపల్లిలో ఇంచార్జి గనిపాక కుమార్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిరుపేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం యొక్క బాధ్యతను గుర్తు చేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సంపేట సుధాకర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు విన్నకోట గోవర్ధన్ , వివిధ జిల్లాల, మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు వేణు, రాజేష్, సుబ్రహ్మణ్యం, విజయ్ కుమార్, పరమేష్, రాజగోపాల్, రఘువీర్, నరేందర్, కళ్యాణ్, లు హాజరయ్యారు.

## మలబార్‌లో ఆకట్టుకున్న 'నువ డైమండ్ షో'

**విశ్వంభర, ఎల్బీనగర్ :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూంలో "నువ డైమండ్ షో" ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు షోరూం ఇంచార్జీలు ఇషాఖ్, మసూద్ లు తెలిపారు. శనివారం మేనేజింగ్ టీమ్ మెంబర్స్ ఈ విశిష్ట ప్రదర్శనలను కష్టమర్ల శ్రేయోభిలాషుల డాక్టర్ ఆర్తి, ఇంద్రజ పూజలతో కలిసి ప్రారంభించారు. రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో భాగంగా పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడి పై వినియోగదారులు 100శాతం విలువను పొందవచ్చని, కొత్తగా కొనుగోలుచేసిన డైమండ్ విలువపై 25 శాతం వరకు తగ్గింపు లభిస్తుందని పేర్కొన్నారు. 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడి పై శాతం తగ్గింపును పొందవచ్చని తెలిపారు. ఈ ప్రదర్శనలో మార్కెటింగ్ మేనేజర్లు నాగరాజు, సంజీవ్ లతో పాటు వినియోగదారులు పాల్గొన్నారు.




## సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య నాగునాయక్



**విశ్వంభర, చివ్వెంల :** సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మొగ్గయ్యగూడెం గ్రామానికి చెందిన భూక్య నాగు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ జాతి గౌరవం, ఖ్యాతి కోసం బాధ్యతగా పని చేస్తానని ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు సైదా నాయక్, సేవలాల్ సేన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్



**విశ్వంభర, బషీర్ బాగ్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కే.ఆర్ రాజ్ కుమార్ అన్నారు. మాసబ్ ట్యాంక్‌లోని పోచమ్మ ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వెంకట్, మహేష్ గౌడ్, గిరి, బాలాజీ గోస్వామి, పురుషోత్తం, బంగారయ్య, సంజీవ, వీరన్న, జబ్బర్, తిరుపతి, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్, డైరెక్టర్లు ఏకగ్రీవ ఎన్నిక



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లె పహాడ్ గ్రామంలో పాల సంఘం చైర్మన్ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్ గా పోకల బిక్షపతి, డైరెక్టర్లగా పాలేటి వెంకటేశం, ఆలంశెట్టి వెంకటేశంలను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె పహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, సీపీఐ గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న వారిని శాలువాలతో ఘనంగా సన్మానించినారు.

## నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలి

**విశ్వంభర ,ఆత్మకూరు(ఎం):** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునన అర్హులందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆత్మకూరు(ఎం) మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డు లేక పోవడంతో పేద కుటుంబాలకు రేషన్ అందడంలేదన్నారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారిలో 60 శాతం మంది ప్రజలు దినసరి కూలీలె ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్, పథకాలకు అర్హత కలిగిన వారు ఉన్నా రేషన్ కార్డులు లేక వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారని దీంతో పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్య నారాయణ రెడ్డి ,ఎరుకల పాపయ్య, సీఐటీయూ సలహాదారుడు సామ శ్రీనివాస్ రెడ్డి, అఖిలేష్ పాల్గొన్నారు.



## కోదండరాం నువ్వు ఏం చేస్తున్నావ్..




* నిరుద్యోగుల బాధ్యత తీసుకోవాలి
* మాజీ మంత్రి హరీశ్ రావు

**విశ్వంభర, హైదరాబాద్ :** కోదండరాం నువ్వు ఏం చేస్తున్నావ్.. నిరుద్యోగుల బాధ్యత తీసుకోవాలని అంటూ డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకుడు మోతీలాల్ నాయక్‌ను పరామర్శించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం.. అసెంబ్లీని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి మోతీలాల్ నాయక్‌తో మాట్లాడాలి, వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులతో చర్చ జరపాలి. ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాకా నిరుద్యోగులు తరపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. మా పార్టీ ఎంతవరకైనా తెగించి కొట్లాడుతుందని వెల్లడించారు. నిరుద్యోగ యువతీ యువకులకు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుంది. మోతీలాల్ నాయక్ దీక్ష విరమించాలని మీడియా సాక్షిగా విజ్ఞప్తి చేస్తున్నాను. కలిసి ప్రభుత్వంపై పోరాటం చేద్దామని పిలుపునిస్తున్నాను అని వెల్లడించారు.

## కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**విశ్వంభర, భూపాలపల్లి :** జూలై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు 2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల పై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని ఎస్పీ గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇంచార్జ్ డిఎస్పి నారాయణ నాయక్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని SIలు పోలిసు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య




**విశ్వంభర, మేడ్చల్ :** అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం 280 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రొఫెసర్, అడ్వకేట్ ముత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్నీ ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ముత్తయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అంటే విజ్ఞానపు గని అని, ఒక దళిత కుటుంబంలో పుట్టి ప్రపంచ మేటి విజ్ఞాన వేత్తగా పేరు సంపాదించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ దృష్టిలో సమయం అంటే విజ్ఞానమని మన సమయాన్ని జ్ఞానాన్ని పొందడానికి వినియోగించినప్పుడే అన్ని రంగాల్లో సంపూర్ణమైన విజ్ఞానం కలిగి అప్పుడే విజయం సాధిస్తామని అన్నారు. అదేవిధంగా 280 వారాలుగా జ్ఞానమల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నేటి తరానికి పరిచయం చేస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని ప్రొఫెసర్ ముత్తయ్య అన్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు విజ్ఞానాన్ని అందిస్తూ పేరు ప్రఖ్యాతలు పొందిన ప్రొఫెసర్ ముత్తయ్య ముఖ్య అతిథిగా రావడం సంతోషమనే అలాంటి మేధావుల సలహాలు సూచనలతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణసమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, చంద్రయ్య, వడ్డే ఎల్లన్న, కొమ్ము నరేష్, నత్తి విజయ్, కుమార్, కమగల బాబు, చిల్ల అంజయ్య, గరుగుల యాకయ్య, ఏ రాజేష్, బండారి సాయి, యేసు రాజు , వెస్ట్ గోదావరి జిల్లా శ్రీనివాస్, శేఖర్, రాజు, ఒంగోలుదళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ మిషన్ దేశవ్యాప్తంగా పొడిగింపు

- నిధుల విడుదల, పొడిగింపుపై గతంలో 3సార్లు లేఖ రాసిన
- కేంద్ర నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ పట్టణాల అభివృద్ధికి మహర్దశ
- గత బీఆర్ఎస్ సర్కార్ స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లించడంవల్లే అభివృద్ధి కుంటుపడింది
- కాంట్రాక్టర్ వద్ద కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారు
- కాంగ్రెస్‌లోనూ కొందరు ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారు
- తక్షణమే స్మార్ట్ సిటీ నిధుల అవకతవకలు, కమీషన్ల బాగోతంపై విచారణ జరపాలి
- కేంద్ర హో శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ మిషన్‌ను వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు పొడిగించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు కేంద్ర హో శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర నిర్ణయం వల్ల కరీంనగర్, వరంగల్ పట్టణాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి అయ్యే అవకాశాలు మెరుగయ్యాయన్నారు. స్మార్ట్ సిటీ నిధులను విడుదల చేయాలని గతంలో నేను మూడు సార్లు లేఖ రాశాను. కరోనా వల్ల రెండేళ్ల కాలం వృథా కావడంతో స్మార్ట్ సిటీ మిషన్‌ను పొడిగించాలని కోరాం. బీజేపీ పాలిత రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులపట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వచ్చే మార్చి నెలాఖరు వరకు స్మార్ట్ సిటీ మిషన్ ను పొడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు. కేంద్ర నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ పట్టణాలకు మహర్దశ రానుంది. పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు మెరుగయ్యాయి. అయితే కేంద్ర నిధులు దారి మళ్లించకుండా చూడటంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మ్యాచింగ్ గ్రాంట్ నిధులను సకాలంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ నిధులను దారి మళ్లించింది. కేంద్రం విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించి సత్వర పనులు పూర్తి చేసినట్లయితే కరీంనగర్, వరంగల్ పట్టణాలు ఇప్పటికే అద్దంలా మెరిసేవి. కానీ రాష్ట ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయకపోవడంతోపాటు కేంద్ర నిధులను కూడా దారి మళ్లించింది. నేను పార్లమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ లో నిలదీసిన తరువాత కేంద్ర నిధులను జమ చేశారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడటంవల్లే స్మార్ట్ సిటీ పనుల్లో జాప్యం జరిగింది. కాంట్రాక్టర్ నుండి కమీషన్లు దొబ్బడం కొందరు పాలకులకు ఆనవాయితీగా మారింది. కాంగ్రెస్ పార్టీలో కొందరు నేతలు మళ్లీ కమీషన్ల కోసం అవతారమెత్తారు. తక్షణమే స్మార్ట్ సిటీ నిధుల అవతవకలు, కమీషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**విశ్వంభర, దోమ:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బ్రాహ్మన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా ,ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరంగా వృద్ధి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. విద్య ద్వారానే అసమాతను తొలగిపోతాయని, బడుగు బలహీన వర్గాల విద్య అభివృద్ధికి నిరంతరంగా పనిచేసిన వ్యక్తి అన్నారు. కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, అతనిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి మండలం విటి నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 20052006 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బిజె గార్డెన్ లో ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమం లో 2005 2006 బ్యాచ్ హెడ్ మాస్టర్ అనంత రామారావు, ప్రభాకర్ రెడ్డి, బుచ్చయ్య, రేణుక, అన్వర్, జమదగ్ని, కమలాదేవి, శివరామకృష్ణ పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐదు ఫోన్లు బాధితులకు అందజేత




**విశ్వంభర, కల్వకుర్తి జూన్ 30:** కల్వకుర్తి మండలంలోని వివిధ ప్రాంతాల్లో పలువురు పోగొట్టుకున్న ఫోన్లను స్థానిక ఎస్సై మాధవరెడ్డి పోలీస్ స్టేషన్లో అందజేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ఫోన్లు పోయినట్లు బాధితులు చేసిన ఫిర్యాదుల మేరకు ట్రేస్ చేయగా ఐదు ఫోన్లు గుర్తించి పట్టుకున్నామన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే CEIR పోర్టల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.



మన్నెగూడ పటేల్ ఫామ్ హౌస్‌లో ఆదివారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, పూడూరు

## ఉపాధ్యాయుల బదిలీలపై రేవంత్ సర్కార్ కీలక ప్రకటన



విశ్వంభర, హైదరాబాద్ : ఉపాధ్యాయుల బదిలీలపై రేవంత్ సర్కార్ కీలక ప్రకటన చేసింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు ఉంటాయని తెలిపింది. పాఠశాల విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియకు రూపకల్పన చేయనున్నారట. 019 వరకు విద్యార్థులున్న పాఠశాలకు ఒకరు, 20 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఇద్దరు, 61 నుంచి 90 వరకు విద్యార్థులున్న పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా గత ప్రభుత్వం 2015, జూన్, 27న జీవో నెం: 17, 2021, ఆగస్టు 21న జీవో నెం: 25 జారీ చేసింది. విద్యార్థుల సంఖ్య, వారికి మెరుగైన విద్యా బోధనను దృష్టిలో ఉంచుకొని తాజాగా ఆయా పాఠశాలలకు పోస్టులకు కేటాయింపులు చేస్తారని సమాచారం. 110 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఒకటి, 11 నుంచి 40 వరకు విద్యార్థులున్న పాఠశాలకు రెండు, 41 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలకు మూడు, 61పైన విద్యార్థులున్న పాఠశాలకు ఆ పాఠశాలకు మంజూరైన అన్ని పోస్టులు భర్తీ చేసేలా వెబ్ ఆప్షన్ల కేటాయింపులు చేస్తారని సమాచారం. ఒక్క విద్యార్థి లేని పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించలేదని...ప్రస్తుతం ఉన్న విద్యార్థులకన్నా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరితే పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపులు ఉంటాయట.

## వలిగొండలో మన్ కీ బాత్ కార్యక్రమం



**విశ్వంభర, వలిగొండ :** నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదివారం తొలిసారిగా మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజానికి ప్రేరణ కలిగించే అంశాలతో తొలి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రజలకు డిస్ ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు భచ్చు శ్రీనివాస్ , బీజేపీ మండల నాయకులు దోగుపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్, మందుల నాగరాజు బీజేవైఎం జిల్లా నాయకులు , మైసోల్ల మత్యగిరి ,రేగురి అమరేందర్ , బీజేవైఎం మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి ,కీర్తి వెంకటేశం, ఆనకంటి శివకుమార్, గుండ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలోనే విద్యాలయాలు నిర్మించాలి



**విశ్వంభర, ఆమనగల్లు :** తలకొండపల్లి మండలానికి మంజూరైన మహాత్మా జ్యోతిరావు పూలె బీసీ గురుకుల విద్యాలయాన్ని ఇదే మండలంలో ఏర్పాటు చేయాలని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తలకొండపల్లిలో భవనం లేదనే సాకుతో మహశ్వరం తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ కాలేజీ కి సొంత భవనం లేదన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహా స్వామి గుడి దగ్గర 225 సర్వే నంబర్ లో 100 ఎకురాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, ప్రభుత్వం స్పందించి ఆ స్థలంలో జ్యోతి రావు పూలె విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భవనాలు నిర్మించాలని ఆయన కోరారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం
- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- ఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, మధిర :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చింది అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

**ఆసుపత్రి ప్రారంభం,**
**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు అల్లపాడు వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామాంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని. రూ.275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేశారు. ఆ తరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికారు.

## వలిగొండలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**విశ్వంభర, వలిగొండ :** కశ్మీర్ 370 ఆర్టికల్‌ను మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న ఏక్ దేశ్ మే దో ప్రధాన్ దొ నిసాన్ నహీ చలేగా అనే నినాదంతో పోరాడిన డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బలిదాన్ దివాస్ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 23 జూన్ నుండి 6 జూలై వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పక్షోత్సవల్లో భాగంగా ఆదివారం వలిగొండ స్థానిక బస్టాండ్ లో మొక్కలు నాటారు. బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ , జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య , అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ , మండల ఉపాధ్యక్షులు దోగుపర్తి సంతోష్ , దయ్యాల వెంకటేష్, బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కోకన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రేగూరి అమరేందర్, మైసోల్ల మత్స్యగిరి , బీజేవైఎం మండలాధ్యక్షులు రంజిత్ రెడ్డి, కీర్తి వెంకటేశం, మాటూరి శివకుమార్, బర్ల మల్లేష్, గుండా సందీప్ కుమార్, రేగు శ్రీధర్ నాగరాజు, ఆవనగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ మార్క్

**స్మార్ట్ సిటీస్ మిషన్ గడువు పొడిగించిన కేంద్రం**

**కరీంనగర్, వరంగల్ ప్రజలకు శుభవార్త**

**రూ.518 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న 66 పనులు**




**విశ్వంభర, హైదరాబాద్:** స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్ లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్ లో 25 పనులు పూర్తయ్యాయి. రూ. 287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రానికి తెలియజేశారు.

**ఎప్పటి వరకు పొడిగింపంటే!**

స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున, ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సూచించింది.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా ఇటీవల ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రం స్మార్ట్ సిటీ పనుల గడువును పెంచింది. స్మార్ట్ సిటీ అనే పదం 2009 ఆర్థిక సంక్షోభం తర్వాత నుంచి విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. పట్టణాలను స్మార్ట్ సిటీలను మార్చేందుకు విమానాశ్రయాలు, హైవేలు ఇతర కమ్యూనికేషన్ల నెట్‌వర్క్ తో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు. తొలి ఎన్డీఏ ప్రభుత్వంలో జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ ద్వారా ప్రపంచ మార్పులకు అనుగుణంగా స్మార్ట్ సిటీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. జూన్ 2015లో స్మార్ట్ సిటీ మిషన్ ప్రకటించింది. ఈ మిషన్ కింద ఐదేళ్లలో వంద నగరాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

# ప్రజాపాలనలో కొలువుల జాతర

**నిరుద్యోగులకు భరోసాగా నిలబడుతున్నాం**

**యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణ**

**సామ రామ్మోహన్ రెడ్డి**




**విశ్వంభర, హైదరాబాద్:** కొత్త ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో కొలువుల జాతర కొనసాగుతోందని, ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు భరోసాగా నిలబడిందని, కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ట్విట్టర్ వేదికగా తెలియజేస్తూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలు, రిజర్వేషన్ల వివాదాలు, ఫలితాల నిలిపివేతలు, కోర్టు కేసులు నిరుద్యోగులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయని, దాదాపు నాలుగు లక్షల మంది దరఖాస్తు చేసుకున్న గ్రూప్ 1 పరీక్షను హైకోర్టు రెండు సార్లు రద్దు చేసిందని గుర్తు చేశారు. గత పాలకవర్గాన్ని తప్పించి కొత్త చైర్మన్ ను, బోర్డు సభ్యులను నియమించిందని, యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణను కూడా కట్టుదిట్టం చేసిందని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే ఢిల్లీకి వెళ్లి యూపీఎస్ సీ ఛైర్మన్ ను కలిసి జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారని అన్నారు.గత ప్రభుత్వ హయంలో వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల పరిధిలో ప్రధాన అడ్డంకిగా మారిన కోర్టు కేసుల చిక్కుముడులన్నింటినీ ఒక్కటొక్కటిగా కొత్త ప్రభుత్వం అధిగమించిందని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మొత్తం 28,942 మందికి ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని తెలియజేశారు.

**జాబ్ క్యాలెండర్‌ను అమలుకు ప్రయత్నాలు మొదలు**

మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ద్వారా మొత్తం 28,942 పోస్టులను కొత్త ప్రభుత్వం భర్తీ చేసిందని, వీటిలో 15,371 పోస్టులకు పురుషులు ఎంపిక అవ్వగా.. మిగతా 13,571 పోస్టులను మహిళలు సాధించారన్నారు. గతంలో నియామకాల్లో అడ్డంకిగా ఉన్న రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలోనూ కోర్టు తీర్పులకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అనుసరించిందని తెలిపారు. అలాగే ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, అందులో భాగంగానే గతంలో రెండుసార్లు రద్దయిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించిందని, అందుకు సంబంధించి టీజీపీఎస్సీ రేపో ఎల్లుండో ఫలితాలను వెల్లడించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం అందించారు.

**గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా డీఎస్సీ**

మరోవైపు గ్రూప్ 2 పరీక్షలను షెడ్యూలు ప్రకారం ఆగస్టులో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 నుంచి ఇప్పటివరకు 27 ఉద్యోగ ప్రకటనలు జారీ చేయగా.. గత ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలతో 5 ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించిన రాత పరీక్షలు రద్దయ్యాయని, అప్పుడు నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఒక్కటి కూడా వెల్లడి కాలేదని తెలిపారు. కొత్త ప్రభుత్వం నియమించిన టీజీపీఎస్సీ బోర్డు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసిందని, అప్పుడు పెండింగ్లో పెట్టిన గ్రూప్ 4 ఫలితాలను విడుదల చేసిందని, ప్రస్తుతం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. ఇక 1540 ఏఈఈ పోస్టులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన కూడా పూర్తయిందని, వ్యవసాయ, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల సెలెక్టెడ్ లిస్ట్ కూడా విడుదలైందని తెలిపారు. అలాగే 581 వసతి గృహ సంక్షేమాధికారుల పోస్టులకు పరీక్షలు ఈనెల 29తో ముగియనున్నాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా 11062 పోస్టులను మెగా డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించిందని, టెట్ 2024ను ప్రశాంతంగా నిర్వహించిందని సామా రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు చెల్లించాలి

- రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎల్ఎన్ రెడ్డి
- తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు వినతి పత్రం అందజేత



విశ్వంభర, ఆమనగల్లు : తెలంగాణ సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో చేసిన పనులకు ప్రభుత్వం నుంచి డబ్బులు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో దాదాపు 1800 కోట్ల దాకా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, మన ఊరు మనబడి, అంతర్గత మురుగు కాలువలు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ పనుల వంటి గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్లు చేసిన పనులకు పెండింగ్ బిల్లులపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దీంతో స్థానిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్లు ఆందోళన చెందుతూ, ఆర్థిక ఇబ్బందులతో మానసిక క్షోభ కుగురై ఇప్పటిదాకా 60 మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సర్పంచ్లు ఎదుర్కొంటున్న ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని వినతి పత్రంలో గవర్నర్ ని కోరామని తెలిపారు.

## ది హైదరాబాద్ బోట్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవలు




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో ది హైదరాబాద్ బోట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజాహితం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని మాజీ ఎమ్మెల్సీ, క్లబ్ అధ్యక్షులు చెన్నాడి సుధాకర్ రావు తెలిపారు. ఆదివారం ది హైదరాబాద్ బోట్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త కమిటీ సభ్యులతో కలిసి సుధాకర్ రావు మాట్లాడారు. ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలపై ప్రజలను చైతన్యవంతులు చేయడంతో పాటు మురికివాడల్లో క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులో నిర్వహించడం చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రత్యేకంగా కొన్ని అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను, కాలనీలను ఎంపిక చేసి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో పనిచేస్తామని ప్రకటించారు. కరోనా, తుఫాన్ సమయంలో 10 లక్షల చొప్పున 20 లక్షల రూపాయల సహాయాన్ని క్లబ్ తరపున అందించామని చెప్పారు. క్లబ్ సభ్యుల కోసం హెల్త్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు సుధాకర్ రావు. క్లబ్ మెంబర్స్ కోసం ఇతర రాష్ట్రాల క్లబ్బులతో ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. తద్వారా బోట్ క్లబ్ మెంబర్లు ప్రస్తుతం అనుసంధానమైన వివిధ రాష్ట్రాల్లోని 59 ఆయా క్లబ్ లలో కూడా సౌకర్యాలను పొందవచ్చని తెలిపారు. 2024 26 సంవత్సరానికి గాను ఎన్నికైన కొత్త కమిటీని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. 8వసారి ప్రెసిడెంట్ గా చెన్నాడి సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గా ఏ మురళీధర్ రెడ్డి, సెక్రటరీగా 8వ సారి టి అమరేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బి నరేందర్ రావు, కోశాధికారిగా కె ధరణిధర్, బోట్ క్లబ్ మీటింగ్ కమిటీ మెంబర్స్ గా హెచ్ వీ సురేందర్ నాథ్, సోమ విజయ్ ప్రకాష్, శేషగిరిరావు తుమ్మల, టి శ్రీధర్ రెడ్డి, వి సుధీర్ రెడ్డి, వి విజయ్ గోపాల్ రావు లు ఎన్నికైనట్లు ప్రకటించారు క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సత్కారం



విశ్వంభర, బషీర్ బాగ్ : హైదరాబాద్ డీఈఓ కార్యాలయ అడిటర్ సరళాదేవి, సర్వ శిక్ష అభియాన్ సూపరింటెండ్ చక్రవర్తి పదవి విరమణ సందర్భంగా డీఈఓ రోహిణి, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్ సెక్రటరీ ఎం.భాస్కర్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరళ దేవి, చక్రవర్తి ల సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, వి.డేవిడ్, కోశాధికారి ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి జయంతి, రవి, ముజాహిద్ అలీ, అసిస్టెంట్. ప్రభుత్వానికి కమీషనర్ పరీక్షలు చారి, రమేష్, సూర్య, అరుణ జ్యోతి, లావణ్య, మీర్జా, శ్రీనివాస్ బాబు, సుదర్శన్, కనీజ్ ఫాతిమా, రజిత, కె.పి.అనురాధ, జి. రాజ్‌కుమార్, ఫరూక్ అలీ, విజయలక్ష్మి, సి.రాజశేఖర్, ప్రవీణ, బాల్‌రాజ్, శ్రీనివాస్, పవన్, బసీర్ అహ్మద్ ఒవైస్, యువేందర్, సూర్య, వెంకటేష్, అర్చన, మంజు నర్సింహ, ఖాజా షోయిల్ అహ్మద్, ఫయాజ్ అలీ, అజ్మత్, రాజేందర్, రాణి, కౌసర్, హేమావతి, గిరిజ, రేణుక, జాకీర్, సాజిద్, సాయిలేక, శశిరత్న, సురేష్, శ్రీధర్, హమీద్, అల్తాఫ్, ఇమ్రాన్, దేవిప్రసాద్, జంబయ్య, కిరణ్, ఎ.రాకేష్, శేఖర్, లక్ష్మీపతి, వనజ శివ జ్యోతి, జాకీర్, సుధేష్ణ, కృష్ణ, గౌసియా, చైతన్య, రోహిత్, మధు, సునీల్, సౌజన్య, సుకన్య, శ్రీకాంత్, ప్రవీణ్, శ్రీదేవి, అజీజ్, పరమేష్ , కుశాల్, సాదత్, జమీల్, రవి, ఇమ్రాన్, దామోదర్, కులకరిణి, సఫ్దర్, సునీత, పూర్ణిమ, జాన్సి, శశికళ, రోషన్, లక్ష్మి, మారతమ్మ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి బీజేపీ కేంద్రమంత్రి

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం రాత్రి అనూహ్య పరిణామం జరిగింది. ఉప్పు, నిప్పుగా ఉండే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఇద్దరు ప్రముఖులు ఒకేచోట కలవడం సంచలనంగా మారింది. హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్ రెడ్డి తన నివాసానికి ఆహ్వానించారు. ఇంటికి వచ్చిన పీయూష్ గోయల్‌కు సీఎం ఘన స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కాగా, రాజకీయ ప్రత్యర్థులు అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం నివాసానికి బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి వెళ్లి భేటీ కావడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది.



## ఎంపీ నిధులతో కొమురవెల్లి అభివృద్ధి చేస్తా

**చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేలా చూస్తా**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



విశ్వంభర, చేర్యాల: చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఏర్పాటు అయ్యేలా చూస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎంపీ నిధులతో కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్నాలు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో తెలంగాణకి కేంద్రం నిధుల మంజూరులో అలసత్వం ప్రదర్శించిందని ఆరోపించారు. ఈ సారి తెలంగాణకి నిధులు మంజూరులో ఎంపీలు పోరాడాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. హరీష్ రావు జనగామ నియోజకవర్గ పరిధిలోని మండలాలకు వచ్చే నీటిని తపాస్ పల్లి రిజర్వాయర్ తో సిద్దిపేటకు తీసుకెళ్లి చేర్యాల రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. రంగనాయక సాగర్ నుంచి నకిరేకల్, తుంగతుర్తి బ్రహ్మణ బంజర్ పల్లి, వెల్మాల కాలువలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లో ఉండాలి

**రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం తగ్గి పోవాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజలకు అవసరం ఉన్నంత వరకు ఉచిత రేషన్ పథకం కొనసాగించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్రానికి సూచించారు. దేశ ప్రజలకు ప్రధాని అందిస్తున్న సేవలు కొనసాగించాలని కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్లో వెంకయ్యనాయుడు జీవితం, 13వ ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు లక్ష్యం, సందేశం, మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం అనే మూడు పుస్తకాలను ప్రధాని మోడీ వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్ఫార్మ్ నినాదంతో ముందుకెళ్తున్నారని కొనియాడారు. యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. మాతృభాషలను కేంద్రం ప్రోత్సహించడం గొప్ప విషయమని తెలిపారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లోనే ఉండాలని పేర్కొన్నారు. భారతీయ భాషల తర్వాతే ప్రభుత్వ ఆదేశాలు ఆంగ్ల భాషలో ఉండాలని సూచించారు. మాతృభాష, సోదర భాష తర్వాతే ఇతర భాషలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 'ఉత్సాహం ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి రావాలన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను ప్రోత్సహించాలని, చట్ట సభలకు ఎంపికైన వారు హుందాగా ప్రవర్తించాలన్నారు. విలువలు పాటిస్తూ మాతృభాషను ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని కోరారు. విలువలు కాపాడాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందన్నారు. సిద్ధాంతం నచ్చకపోతే నాయకులు పార్టీ మారవచ్చని అయితే పార్టీ ద్వారా వచ్చిన పదవిని వదిలి వెళ్లాలని సూచించారు. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం తగ్గి పోవాలని, గుణం చూసి నాయకులకు ఓటు వేయాలన్నారు. మార్పు రాకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని, దేశ ప్రతిష్టను నిలబెట్టాలంటే చెడు పోకడలను అడ్డుకోవాలి' అని వెంకయ్య నాయుడు కోరారు.

# అరకు కాఫీ అదుర్స్

- ఆ కాఫీకి ఎన్నో అవార్డులు
- ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు భారీ డిమాండ్
- వికసిత్ భారత్ కోసం కృషి చేస్తున్నాం
- మా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం
- ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు జరిగాయి
- అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి
- లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలి మన్ కీ బాత్ కార్యక్రమం
- ప్రధాని మోడీ మన్ కీ బాత్ 111 ఎపిసోడ్



**విశ్వంభర, ఢిల్లీ:** 2024 ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలని, ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇంత పెద్ద ఎన్నికలు జరగలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్'లో మాట్లాడారు. మోడీ 3.0లో ఇది తొలి మన్ కీ బాత్. పలు కీలక అంశాల్ని ప్రధాని మోడీ ఇందులో ప్రస్తావించారు. మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం కొన్ని రోజులు ఆగింది కానీ.. మన్ కీ బాత్ స్ఫూర్తి దేశంలో వికసిస్తూనే ఉందన్నారు. దాదాపు నాలుగు నెలల తర్వాత ఆయన ఈ కార్యక్రమం ద్వారా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రోగ్రామ్‌లో ఇది 111వ ఎపిసోడ్. అంతకుముందు ఫిబ్రవరిలో 110వ 'మన్ కీ బాత్' ప్రోగ్రామ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. మూడు నెలల్లో లక్షల్లో సందేశాలు వచ్చాయన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తప్పకుండా వస్తానని, మా ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారు. అందుకే మీ అందరి మధ్య ఉన్నానని, వికసిత్ భారత్ కోసం కృషి చేస్తున్నామన్నారు. అందులో 65 కోట్ల మంది ఓట్లు వేశారు. దీని కోసం కృషి చేసిన ఎన్నికల కమిషన్‌తోపాటు ఓటింగ్ ప్రక్రియతో పాల్గొన్న ప్రతి ఒక్కరిని మోదీఃడీ అభినందించారు.

**అరకు కాఫీపై ప్రశంసలు**

ఆంధ్రా ప్రత్యేక కాఫీ గురించి ఆయన ప్రస్తావించారు. అరకు ఏజెన్సీలో పండించే ప్రత్యేక కాఫీ గురించి ప్రధాని మోడీ దేశ ప్రజలకు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు చెందిన ఎన్నో ఉత్పత్తులకు డిమాండ్ ఉందని, భారత్‌కు చెందిన ఏదైనా స్థానిక ఉత్పత్తి ప్రపంచవ్యాప్తం కావడం చూసినప్పుడు గర్వంతో నిండిపోయనన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని అల్లూరి సీతా రామరాజు జిల్లాలో అరకు కాఫీని అధిక మొత్తంలో పండిస్తారు. ఇది గొప్ప రుచి, సువాసనకు ప్రసిద్ధి చెందిందని మోదీ కొనియాడారు. స్థానిక ఉత్పత్తులకు ప్రజాదరణ పొందాలన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో లోక్‌సభ ఎన్నికలపై మాట్లాడారు. మన రాజ్యాంగం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలపై తమకున్న అచంచల విశ్వాసాన్ని వ్యక్తం చేసినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. ఈ విజయంతో 17 ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. తమదైన స్టైల్లో ట్రోఫీని మరోసారి ఇంటికి తీసుకొచ్చారు. భారత జట్టును చూసిన నేను గర్వపడుతున్నాను అంటూ చెప్పుకొచ్చారు. అలాగే టోక్యో ఒలింపిక్స్ గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. టోక్యో ఒలింపిక్స్‌లో మన ఆటగాళ్ల ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుందని మోదీ అన్నారు. టోక్యో ఒలింపిక్స్ నుంచి మన ఆటగాళ్లు పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్నారన్నారు. ఆటగాళ్లందరినీ కలుపుకుంటే, దాదాపు 900 అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారు.

**కర్తుంబి గొడుగులు చాలా అద్భుతం**

ప్రధాని మోడీ ప్రత్యేక రకమైన గొడుగుల గురించి ప్రస్తావించారు. ఈ గొడుగులు మన కేరళలో తయారవుతున్నాయని తెలిపారు. కేరళ సంస్కృతిలో గొడుగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. అక్కడ అనేక సంప్రదాయాలు, ఆచారాలలో గొడుగులు ఒక ముఖ్యమైన భాగం. 'కర్తుంబి గొడుగులు' కేరళలోని అట్టప్పాడిలో తయారు చేయడం జరుగుతోంది. గొడుగులు చాలా అద్భుతంగా ఉంటాయి. ఈ గొడుగులను గిరిజన సోదరీమణులు తయారుచేస్తారు. ఈ గొడుగులకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉంది. ఆన్‌లైన్‌లో కూడా విక్రయిస్తున్నారని మోదీ వెల్లడించారు. జూన్ 30 చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోడీ అన్నారు. మన గిరిజన సోదరులు, సోదరీమణులు ఈ రోజును 'హల్ డే'గా జరుపుకుంటారు. ఈ రోజు విదేశీ పాలకుల దురాగతాలను తీవ్రంగా వ్యతిరేకించిన వీరుడు సిద్ధోకన్హు అద్భుతమైన ధైర్యంతో ముడిపడి ఉందన్నారు. వేలాది మంది సంతాలీ సహచరులను ఏకం చేశారని, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. 1857లో భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి రెండేళ్ళ ముందు అంటే 1855లో జరిగింది.జార్ఖండ్‌లోని సంతాల్ పరగణాలో మన గిరిజనులు విదేశీ పాలకులకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టినట్లు మోదీ గుర్తు చేశారు. రేడియో కార్యక్రమంలో పర్యావరణం, మొక్కలు నాటడంపై చర్చించారు. ప్రపంచంలో అత్యంత విలువైన సంబంధం ఏది అంటే పర్యావరణం అన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ తల్లి కోసం మొక్కలు నాటుతున్నారని, ఉద్యోగం చేసే మహిళ అయినా, గృహిణి అయినా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతున్నారని ప్రధాని అన్నారు.

**మా అమ్మ పేరు మీద ఓ చెట్టు నాటాను**

ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రచారం ప్రారంభించడం జరిగిందన్న మోడీ.. ఈ ప్రచారం పేరు – ఏక్ పీడ్ మా కే నామ్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. తన తల్లిని గుర్తు చేసుకున్నారు. తల్లి పేరిట ఒక చెట్టును తప్పనిసరిగా నాటాలని ప్రధాని మోదీ అన్నారు. మా అమ్మ పేరు మీద కూడా ఓ చెట్టు నాటాను. మనందరి జీవితంలో తల్లికి అత్యున్నత స్థానం ఉంది. భూమి తల్లిని కూడా జాగ్రత్తగా చూసుకోండి. ఆమె కూడా మమ్మల్ని మా అమ్మలాగే చూసుకుంటుందని హితవు పలికారు. ఈ ఏడాది మే నెలలో తుర్క్‌మెనిస్థాన్‌లో జాతీయ కవి 300వ జయంతి వేడుకలు నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచంలోని 24 మంది ప్రముఖ కవుల విగ్రహాలను తుర్క్ మెనిస్థాన్ అధ్యక్షుడు ఆవిష్కరించారు.

ఈ విగ్రహాలలో ఒకటి గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఉందని గుర్తు చేశారు. ఇది గురుదేవ్ పట్ల గౌరవం, భారతదేశం పట్ల గౌరవం అన్నారు. జూన్ నెలలో రెండు కరేబియన్ దేశాలు సురినామ్ సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ తమ భారతీయ వారసత్వాన్ని ఉత్సాహంతో జరుపుకున్నారని ఆయన అన్నారు. సురినామ్‌లోని భారతీయ సంతతి ప్రతి సంవత్సరం జూన్ 5ని ఇండియన్ అరైవల్ డే, ఓవర్సీస్ డేగా జరుపుకుంటుందన్నారు. ఇటీవల జరుపుకున్న యోగా దినోత్సవం ప్రాముఖ్యత గురించి ప్రధాన మంత్రి మరోసారి ప్రస్తావించారు. ఇది జీవితానికి ఎంత ముఖ్యమైనదో చెప్పారు. ఈ నెల 10వ యోగా దినోత్సవాన్ని ప్రపంచమంతా ఎంతో ఉత్సాహంగా, ఉత్సాహంగా జరుపుకుందని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నానని, కశ్మీర్‌లో యువతతో పాటు అక్కాచెల్లెళ్లు, కూతుళ్లు కూడా యోగా దినోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. జూన్ 30న ఆల్ ఇండియా రేడియో సంస్కృత బులెటిన్ ప్రసారమై 50 ఏళ్లు పూర్తి చేసుకుంటోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ బులెటిన్ చాలా మందిని 50 సంవత్సరాలుగా సంస్కృతంతో నిరంతరం కనెక్ట్ చేసింది. ఆల్ ఇండియా రేడియో కుటుంబాన్ని అభినందించారు. బెంగళూరుకబ్బన్ పార్క్ ఉందని చెప్పారు. ఇక్కడి ప్రజలు ఈ పార్కులో కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ వారానికి ఒకసారి, ప్రతి ఆదివారం, పిల్లలు, యువకులు, పెద్దలు తమలో తాము సంస్కృతంలో మాట్లాడుకుంటారని ప్రధాని మోడీ తెలిపారు.

## వెంకయ్యనాయుడు సేవలు దేశం మరవదు



**గ్రామ స్థాయి నుంచి ఉన్నత స్థానానికి ఎదిగారు**

**ప్రధాని నరేంద్ర మోడీ**

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రామ స్థాయి నుంచి ఉపరాష్ట్రపతిగా ఎదిగిన గొప్ప వ్యక్తి వెంకయ్య నాయుడు అని, ఆయన జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఆయనపై రూపొందించిన మూడు పుస్తకాలను మోడీ వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఆదివారం గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్ లో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ గా పాల్గొన్నారు. 'సేవలో వెంకయ్య నాయుడు జీవితం', '13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు లక్ష్యం, సందేశం', 'మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం' అనే పుస్తకాలను మోదీ విడుదల చేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఈ పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని, మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. వెంకయ్య నాయుడుతో తాను సుదీర్ఘకాలం కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని మోదీ చెప్పారు. వేలాది కార్యకర్తలు ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి 17 నెలల పాటు జైలులో ఉన్నారని గుర్తుచేశారు. స్వచ్ఛభారత్, అమృత్ యోజన వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి కేంద్ర మంత్రిగా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖలో ఆయన తనదైన ముద్ర వేశారని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు తొలుత రాజ్యసభకే వెళ్లిందని, అప్పుడు చైర్మన్ గా ఉన్న వెంకయ్య నాయుడు సభను సజావుగా నడిపించి బిల్లు ఆమోదం పొందడానికి కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఆయన వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరని చెప్పారు. ఆయన దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండి మార్గనిర్దేశం చేయాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు.

## ఆర్మీ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది



**విశ్వంభర, ఢిల్లీ:** ఇండియన్ ఆర్మీ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు స్వీకరించారు. 2022 మే నుంచి ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ మనోజ్ పాండే పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానాన్ని భర్తీ చేశారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది దీనికి ముందు ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్‌గా ఉన్నారు. పరమ విశిష్ట సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, మూడు జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డ్‌లను ఆయన అందుకున్నారు.కాగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఉపేంద్ర ద్వివేది, సైనిక్ స్కూల్ రేవాలో చదివారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీయే)లో చేరారు. 1984 డిసెంబర్‌లో జమ్ముకశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. ఆ తర్వాత కశ్మీర్ లోయ, రాజస్థాన్ ఎడారులలో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల బెటాలియన్‌కు నేతృత్వం వహించారు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సాం రైఫిల్స్, అస్సాం రైఫిల్స్ సెక్టార్ కమాండర్‌గా తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో ఉపేంద్ర ద్వివేది విశేష సేవలు అందించారు. ఈశాన్య ప్రాంత కమాండర్‌తోపాటు ఇండోమయన్మార్ సరిహద్దు నిర్వహణ బాధ్యతలు వహించారు. ఆ తర్వాత రైజింగ్ స్టార్ కార్ప్స్‌ను కమాండ్ చేశారు. 20222024 వరకు సవాళ్లతో కూడిన వెస్ట్రన్ ఫ్రంట్, నార్తర్న్ ఆర్మీకి నేతృత్వం వహించారు.

## మోడీ ఆదేశాలతో కేజ్రీవాల్ అరెస్ట్

**దురుద్దేశంతోనే దర్యాప్తు సంస్థ ఈ పని**

**ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు**



**విశ్వంభర, ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేయడంపై ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు సీబీఐ అరెస్టు చేసిందని ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. దర్యాప్తు సంస్థ దురుద్దేశంతోనే ఈ పని చేస్తుందని కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) తన ఆర్డర్‌లో పేర్కొందన్నారు. ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. డబ్బులు రికవరీ చేయలేదన్నారు. అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అన్నారు. ఈడీ ఉత్తర్వుల కాపీని తీసుకోకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా హైకోర్టును ఆశ్రయించి ఆ బెయిల్‌పై స్టే తీసుకువచ్చిందన్నారు. ఆ తర్వాత అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆదేశాలతో అరెస్టు చేసిందన్నారు. కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి బెయిల్ రావడం ఖాయమని.. ఆ సమయంలో మోదీ ప్రభుత్వం సీబీఐని వెళ్లి అరెస్టు చేయాలని చెప్పిందని.. దర్యాప్తు సంస్థలను ఎంత బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారో చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ మరొకటి ఉండదంటూ విమర్శలు గుప్పించారు. ప్రధాని ఎలాంటి దురుద్దేశంతో పని చేస్తున్నారో దేశం మొత్తం చూస్తోందని.. మీ ఈడీ, సీబీఐ చర్యలకు వ్యతిరేకంగా రేపు భారత కూటమికి చెందిన అన్ని పార్టీలు పార్లమెంట్ హౌస్‌లో నిరసన తెలుపుతాయన్నారు. ఈడీ, సీబీఐ దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## నీటి సమస్యలకు చెక్ : ఢిల్లీ మంత్రి అతిశీ



**విశ్వంభర, ఢిల్లీ:** భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన చంద్రవాల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని పంప్‌హౌస్‌ను ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి ఆతిశీ ఆదివారం సందర్శించారు. త్వరగా దానికి మరమ్మతులు చేయాలని, సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ఇతర ప్లాంట్‌లపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ గురించి ఎక్స్ వేదికగా ఆతిశీ మాట్లాడుతూ "అధిక వర్షాల వల్ల చంద్రవాల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని పంపింగ్ హౌస్‌లో మోటార్లు దెబ్బతిన్నాయి. దీనివల్ల దేశ రాజధానిలోని అనేక ప్రాంతాల్లో నీటి అంతరాయం కలిగింది. సమస్యను పరిష్కరించడానికి జల్ బోర్డు రంగంలోకి దిగింది. ప్లాంట్లో దాదాపు 80 శాతం మరమ్మతులు పూర్తయ్యాయి. త్వరలో అంతరాయం లేకుండా నీటి సమస్యను పరిష్కరిస్తాం" అని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలుకురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చి చేరింది. గత 24 గంటల్లో సఫ్దార్‌జంగ్‌లో 228.1 మిల్లీమీటర్ల వాన పడింది. వాతావరణ శాఖ దేశ రాజధానిలో జులై 2 వరకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇటీవల ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 1 పైకప్పులో కొంతభాగం కూలి ఒకరు మృతిచెందగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోహిణీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి (39) మృతిచెందగా.. న్యూ ఉస్మాన్‌పూర్ ప్రాంతంలో వర్షపునీటి కుంటలో మునిగి ఇద్దరు చిన్నారులు, నిలిచిన నీటిలో మునిగి మరో యువకుడు మృతిచెందారు.

## విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- నీట్ రగడపై పార్లమెంట్‌లో ప్రశ్నిస్తాం
- కాంగ్రెస్ నేత జైరాం రమేష్



**విశ్వంభర, ఢిల్లీ:** నీట్ పరీక్షల వివాదంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. నీట్ రగడపై పార్లమెంట్ వేదికగా తాము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. ఈ ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఏం చేస్తుందనే విషయంపై తమ డిమాండ్లను లోక్‌సభ, రాజ్యసభ ముందుంచుతామని చెప్పారు. అన్ని పరీక్షలను ఎన్టీఏ ప్రైవేట్ కంపెనీల ద్వారా నిర్వహిస్తోంది, స్కామ్‌లు ఎక్కడ నుంచి వెలుగుచూస్తున్నాయో గమనించాలని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు బిహార్, గుజరాత్, మధ్యప్రదేశ్‌ల నుంచే ఈ స్కామ్‌లు బయటపడుతున్నాయని వివరించారు. ఈ వ్యవహారంపై చర్చ జరగాలని తాము పట్టుబడతామన్నారు. విద్యా శాఖ మంత్రి తొలుత పరీక్షల్లో అక్రమాలు లేవని అన్నారని, ఆపై చిన్నపాటి తప్పులు చోటుచేసుకున్నాయని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు సీబీఐ విచారణ, ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారని జైరాం రమేష్ పేర్కొన్నారు.

నీట్ వివాదం, ప్రశ్నాపత్రాల లీకేజ్, నీట్‌యూజీ పరీక్ష రద్దు వంటి అంశాలకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ విషయంలోనే కాకుండా నెట్, యూజీ, ఎన్‌సీఈఆర్‌టీకి సంబంధించి అంశాలున్నాయని చెప్పారు. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే వ్యవస్థలన్నీ ఈ వ్యవహారాలతో ముడిపడిఉన్నాయని పేర్కొన్నారు. ఎన్టీఏ సైతం విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తుందని చెప్పుకొచ్చారు. ఎన్టీఏ తన విధులను ప్రైవేట్ కంపెనీలకు పనులు అప్పగించడం ద్వారా ఎలా చేతులు దులుపుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రశ్నించారు. మరోవైపు నీట్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విపక్షాలు భగ్గుమన్నాయి. విద్యా మంత్రిత్వ శాఖను ప్రక్షాళన చేయాలని, నీట్ వివాదంపై అత్యున్నత స్థాయి విచారణ చేపట్టాలని, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

## విపక్షాల మాస్టర్ ప్లాన్!

- డిప్యూటీ స్పీకర్ బరిలో అయోధ్య ఎంపీ
- ప్రతిపాదించిన మమతా బెనర్జీ పార్టీ



**విశ్వంభర, ఉత్తర్ ప్రదేశ్:** సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)కి చెందిన అయోధ్య ఎంపీ అవధేష్ ప్రసాద్‌ని లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ చేయాలని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఆదివారం కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తోంది. అవధేష్ ఇటీవల అయోధ్య రామ మందిరం నిర్మితమైన ఫైజాబాద్ ఎంపీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రామ మందిరం నిర్మించిన కొన్ని నెలల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ ఓడిపోయింది. దీంతో ఒక్కసారి అవధేష్ పేరు చర్చనీయాంశంగా మారింది.

17వ లోక్‌సభ సమయం నుంచి ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవికి ఇప్పటి వరకు కేంద్రం షెడ్యూల్ విడుదల చేయలేదు. ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఇష్టపడకపోవడంతో ఇటీవల లోక్‌సభ స్పీకర్ పదవికి ఇండియా కూటమి తమ అభ్యర్థిని నిలబెట్టాయి. అయితే, సంఖ్యాబలంగా బీజేపీ కూటమికి ఎక్కువగా ఉండటంతో మూజువాణి ఓటులో బీజేపీ ఎంపీ ఓం బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఈసారి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని బీజేపీ మిత్రపక్షాలకు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలోనే ఫైజాబాద్ నుంచి గెలుపొందిన దళిత వ్యక్తి అవధేష్ ప్రసాద్ పేరును తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బీజేపీకి చెందిన లల్లూ సింగ్‌పై అవధేష్ 50,000 కంటే ఎక్కువ ఓట్లతో గెలుపొందాడు.

## కలిసే పోటీ చేస్తాం

- ఎన్నికల్లో శివసేన(యూ), కాంగ్రెస్‌లతో కలిసి పోటీ
- ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ స్పష్టం





**విశ్వంభర, మహారాష్ట్ర:** మహారాష్ట్రలో ఈ ఏడాది ఆఖరున జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన(ఉద్ధవ్ ఠాక్రె), కాంగ్రెస్‌లతో కలిసి ఎన్సీపీ(ఎస్) పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. సీట్ల పంపకాలపై త్వరలో చర్చలు ప్రారంభమవుతాయన్నారు. శివసేన(యూ), ఎన్సీపీ(ఎస్పీ), కాంగ్రెస్, ఇతరులతో కూడిన మహా వికాస్ అఘాడి(ఎంవీఏ)లు కలిసి ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లలో జరిగే ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని అధికార మహాయుతీ ప్రభుత్వాన్ని దించాలని లక్ష్యంగా ఉంది. 'మా లక్ష్యం అదే. ఇంకా మూడు నెలల సమయం మాకు ఉంది. మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోరాడుతాయని ' శరద్ పవార్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో మిత్రపక్షాల కారణంగా కలిగిన ప్రయోజనాలను కొనసాగించేందుకు మూడు పార్టీలు సిద్ధమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 48 స్థానాలకు గానూ ప్రతిపక్ష ఎంవీఏ 31 సీట్లను గెలుచుకుని సత్తా చాటింది.

అందులో కాంగ్రెస్ అత్యధికంగా 13, శివసేన(యూ) తొమ్మిది, ఎన్సీపీ(శరద్ పవార్) 8 ఎంపీ స్థానాలను గెలిచాయి. మహాయుతి కూటమి కేవలం 17 నియోజకవర్గాల్లో మాత్రమే గెలిచింది. అనేక చీలికల తర్వాత మహారాష్ట్రలో జరగబోయే ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి. ఏక్‌నాథ్ షిండె తిరుగుబాటు కారణంగా ఉద్ధవ్ ఠాక్రె నేతృత్వంలోని ప్రభుత్వం కుప్పకూలింది. ఆ పరిణామాలు దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## గవర్నర్, సీఎం వాగ్వాదం అవమానకరం

- ఆ ఆరోపణలతో రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోంది
- కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ కీలక వ్యాఖ్యలు



**విశ్వంభర, కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ సీవీ ఆనంద బోస్ మధ్య వాగ్వాదం అవమానకరమని బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి అన్నారు. రాష్ట్ర ప్రతిష్టను ఇది దిగజార్చిందని ఆయన విమర్శించారు. గవర్నర్ సీవీ ఆనంద బోస్ సీఎం మమతా బెనర్జీపై కలకత్తా హైకోర్టులో పరువునష్టం దావా వేయడం గురించి అధిర్ రంజన్ చౌదరి మీడియాతో మాట్లాడారు. గవర్నర్‌పై సీఎం మమతా చేసిన ఆరోపణలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని అన్నారు. దీనిపై విచారణ జరుగాలని డిమాండ్ చేశారు. 'వాదనలకు బలం చేకూర్చే సాక్ష్యాధారాలను సీఎం అందించాలి. సరైన విచారణ జరగాలి' అని అన్నారు. గవర్నర్, సీఎం మమత మధ్య ఆరోపణల వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతున్నదని అధిర్ రంజన్ చౌదరి విమర్శించారు. ఇరుపక్షాలు ఆరోపణలు చేసుకునే బదులు వారి వాదనలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు పశ్చిమ బెంగాల్ ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. ఇది అవమానకరమైన ఎపిసోడ్ తప్ప మరొకటి కాదు' అని కామెంట్స్ చేశారు.

# రాష్ట్రంలో బాధాకర పరిణామాలు

- నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలే
- కిరాతక చర్యలకు ప్రజాస్వామ్యంలో తావు లేదు
- వీసీలను రాజీనామాలు చేయాలని ఒత్తిళ్లు
- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



**విశ్వంభర, విజయనగరం:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులు, ప్రభుత్వ భవనాలపై దాడులు, యూనివర్సిటీల్లో వీసీలను బెదిరింపులకు పాల్పడే విష సంస్కృతి తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దౌర్జన్యాలు, కిరాతక చర్యలకు ప్రజాస్వామ్యంలో తావు లేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి దుశ్చర్యలు కొనసాగకూడదన్నారు. అధికారంలో ఉన్న వారు సంయమనం పాటించాలని సూచించారు. విజయనగరంలో మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని పరిణామాలు బాధాకరంగా ఉన్నాయని బొత్స అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పరిణామాలు ఉండకూడదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు ఈ మధ్య కాలంలోనే విజయనగరం పార్టీ ఆఫీసుకు వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారని, విజయనగరంలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ లేదన్నారు. చట్టానికి విరుద్ధంగా ఉన్నాయంటే చట్టపరంగానే చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ ఆఫీసుల మీద కక్ష గట్టడం సరికాదని, చట్టబద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారమే నడుచుకున్నామన్నారు. ఆ జీవోల ప్రకారమే భూ కేటాయింపులు జరిగాయన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీకీ, అలాగే వైయస్ఆర్ సీపీకి కూడా జరిగిందన్నారు. మిగతా పార్టీలకూ అలాగే కేటాయింపులు జరిగాయన్నారు. పార్టీ ఆఫీసులను కూల్చేయడం, బెదిరించడం తన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. పార్టీ ఆఫీసుల లోపలికి వెళ్లి బెదిరించడం తగదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుశ్చర్యలు ఎప్పుడూ జరగలేదన్నారు. ఏ పార్టీ ఆఫీసు మీదకూ, రాజకీయ నాయకుల ప్రాపర్టీల జోలికి ఎవరూ పోకూడదని, చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. ఇలాగే వెళ్తే సివిల్ వార్‌గా మారే ప్రమాదం ఉందన్నారు.

**వీసీలను బెదిరిస్తారా?**

రాజ్యాంగబద్ధంగా జరిగిన నియామకాల్లో ఏవైనా అవకతవకలు జరిగితే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. ఎన్నికైన నాయకులే దౌర్జన్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ సంస్కృతి రాబోయే తరాలకు మంచి సంప్రదాయం కాదన్నారు. అధికారంలో ఉన్న పెద్దలు దయచేసి సంయమనం పాటించాలని సూచించారు. నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీలు బాధ్యతగా మెలగాలని, ఇలాంటివి జరగకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎప్పుడూ ఇలాంటి ఘటనలను సమర్థించబోమన్నారు. మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యూనివర్సిటీల వీసీలను రాజీనామాలు చేయాలంటూ రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నారన్నారు. వీసీలను నామినేట్ చేయడానికి ఒక ప్రక్రియ ఉంటుందన్నారు. సెర్చ్ కమిటీ, ఆ కమిటీలో మూడు పేర్లు ప్రతిపాదించడం, అందులో ఒక పేరును ప్రభుత్వం నామినేట్ చేయడం, గవర్నర్ కు పంపించడం, గవర్నర్ వారిని నామినేట్ చేయడం అనేది ప్రక్రియ అన్నారు. సెర్చ్ కమిటీలో యూజీసీ సభ్యులు, ఉన్నత విద్య అధికారులు ఉంటారన్నారు. ఇది గతంలోనూ ఉందన్నారు. నామినేట్ అయిన వ్యక్తి పనితీరు బాగోలేదనిపిస్తే విచారణ చేసుకోవాలన్నారు. ద్రవిడ యూనివర్సిటీలో వీసీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తే ఆయనపై చర్యలు తీసుకోవాలని తానే గవర్నర్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. ఎన్నికైన నాయకులు 200-300 మందిని తీసుకుని ఆఫీసులకు వెళ్లి బెదిరింపులకు పాల్పడటం తప్పు అని బొత్స సత్య నారాయణ మండిపడ్డారు.

## నకిలీ, విత్తనాలపై అధికారులు ఫోకస్ పెట్టాలి

**రాబోయే ఖరీఫ్ సీజన్‌కు**

**కార్యాచరణ సిద్ధం చేయాలి**

**కేంద్ర మంత్రి పెమ్మసాని**



**విశ్వంభర, గుంటూరు:** రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి అవసరమైన కార్యచరణ రూపొందించాలి అని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ రంగంపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 70 శాతం ప్రజలు వ్యవసాయమే ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలన్న ప్రయత్నం చేస్తున్నాం.. మార్కెట్లో కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, అధికారులు తొందరలోనే అందజేయాలి అని కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడించారు. నకిలీ ఎరువులు, విత్తనాలపై అధికారులు నిఘా పెట్టాలి అని కేంద్రమంద్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఎన్ని రాజకీయ ఒత్తిడిలు వచ్చినా రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు అని హెచ్చరించారు. మార్కెట్లో దొరికే విత్తనాల నాణ్యతపై ల్యాబ్ ల ద్వారా పరీక్షలు జరిపించాలి అని పేర్కొన్నారు. రాబోయే వర్షా కాలంలో వాటర్ మేనేజ్మెంట్ కీలకమైనది.. ఇప్పటి వరకు పూడికతో పేరుకుపోయిన.. ఇరిగేషన్ కెనాల్స్ ను మూడు, నాలుగు వారాల్లోపు పూర్తి స్థాయిలో క్లీన్ చేయిస్తామన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులపై రైతులు ఫిర్యాదులు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు పెడుతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.

## ఏపీ డీఎస్సీ రద్దు!

**విశ్వంభర, అమరావతి:** మెగా డీఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించేందుకు కొత్త ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటనను రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. అయితే, వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో 6100 టీచర్ పోస్టులు మాత్రమే ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్ లో అర్హత సాధించనివారు, ఈ టెట్ ప్రకటన తర్వాత బీఈడీ, డీఈడీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డీఎస్సీతోపాటు టెట్ కూడా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టెట్, మెగా డీఎస్సీకి సంబంధించి ఒకేసారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొదట టెట్ నిర్వహించనున్నారు. ఆ తరువాత డీఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజుల సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డీఎస్సీ పరీక్ష ఉంటుంది. జులై 1న మెగా డీఎస్సీ, టెట్ కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. కాగా, గత డీఎస్సీకి అప్లై చేసుకున్నవాళ్లు దరఖాస్తు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ, కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## ఎస్బీఐ చైర్మన్‌గా తెలుగు వ్యక్తి గర్వకారణం

**చల్లా శ్రీనువాసుల శెట్టికి పవన్ అభినందనలు**



**విశ్వంభర, అమరావతి:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) నూతన చైర్మన్‌గా చల్లా శ్రీనువాసులశెట్టి పేరు సిఫార్సు కావడం గర్వకారణమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా చల్లాకు అభినందనలు తెలిపారు. ఆయన నేతృత్వంలో ఎస్బీఐ మరిన్ని మైలురాళ్లు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎస్బీఐ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఎస్ శెట్టిని ఎస్బీఐ చైర్మన్‌గా ఆర్థిక సేవల సంస్థల బ్యూరో(ఎఫ్ఎస్ఐబీ) సిఫారస్ చేసింది. ప్రస్తుతం చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న దినేశ్ కుమార్ ఖారా ఈ ఏడాది ఆగస్టు 28న పదవీ విరమణ చేయబోతున్నారు. ఆయన స్థానంలో నూతన వ్యక్తిని నియమించడానికి ఎఫ్ఎస్ఐబీ పలువురు సీనియర్ ఉన్నతాధికారులను శనివారం ఇంటర్వ్యూ చేసింది. వీరిలో శెట్టి కూడా ఒకరు. బ్యాంక్‌లో వారి పనితీరు, అనుభవం, ప్రస్తుత పరిమితులను దృష్టిలో పెట్టుకొని చల్లా శ్రీనివాసులు శెట్టిని ఎస్బీఐ చైర్మన్ పదవికి సిఫారస్ చేసినట్లు ఎఫ్ఎస్ఐబీ ఒక ప్రకటనలో వెల్లడించింది.

## త్వరలోనే మహిళలకు తీపి కబురు

- విశాఖ నుంచే ఫ్రీ బస్సు పథకం షురూ
- ఉచిత బస్సు పథకంపై అధ్యయనం చేస్తున్నాం



**విశ్వంభర, విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి. ముఖ్యమంత్రిగా పించన్ల పెంపుపై చంద్రబాబు నాయుడు తొలి సంతకం, మెగా డీఎస్సీపై రెండో సంతకం, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై మూడో సంతకం చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ నుంచి పెన్షన్లు రూ.4 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోగా... జులై 1 నుంచి పెంచి మొత్తాన్ని కలిసి అందజేస్తున్నారు. ఇక, ఏపీలో ఉచిత బస్సు పథకం ఎప్పుడు ప్రారంభమవుతుందా? అని మహిళలు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్రీ బస్సు పథకంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తామని, మహిళలకు తీపి కబురు చెబుతామని అన్నారు. సాగర నగరం విశాఖ నుంచే ఈ పథకం ప్రారంభమవుతుందని మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం అమలవుతోన్న తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకల్లో పర్యటించి అధ్యయనం చేస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ విలీనం విషయంలో గత ప్రభుత్వంపై మంత్రి విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం వైఎస్ జగన్.. ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయలేదని ఆరోపించారు. సిబ్బంది, ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)ని ప్రక్షాళన చేస్తామని ఆయన ఉద్ఘాటించారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతామని రామ్‌ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై కూడా ఆయన విరుచుకుపడ్డారు. రాయలసీమలో జగన్ తర్వాత అక్రమార్జన పెద్దిరెడ్డి కుటుంబానిదేనని ఆరోపణలు చేశారు. 'రాయలసీమలో పెద్దిరెడ్డి కుటుంబ మాఫియా గురించి అందరికీ తెలుసు. జగన్ తర్వాత అక్రమార్జనలో ఆయనదే రికార్డు.. 198590 మధ్య పెద్దిరెడ్డిది ఓ సామాన్య కుటుంబం.. ఇప్పుడు మాత్రం రూ.వేల కోట్లు కూడబెట్టారు.. వైఎస్ఆర్సీపీకి ఆయన కుటుంబం రూ.వేల కోట్లు సమకూర్చింది.. రాష్ట్రంలోని గనులు, ఖనిజాలన్నీ పెద్దిరెడ్డే తవ్వేశారు.. 10 వేల ఎకరాలు దోచేశారు. పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అక్రమాలన్నీ ఆధారాలతో సహా బయటపెడతాం' అని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. చేసిన పాపాలకు జైలుకు వెళ్లకుండా తప్పించుకోలేదని హెచ్చరించారు. పెద్దిరెడ్డి విముక్త రాయలసీమే ప్రజలకు గొప్ప వరమని, హత్యలు దోపిడీలు దాడులు లేకుండా సీమ ప్రజలు సంతోషంగా బతుకుతారని ఇటీవల మంత్రి వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజా ధనాన్ని లూటీ చేశారని రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు అదనపు కార్యదర్శిగా ఐఏఎస్ కార్తికేయ మిశ్రా నియమితులయ్యారు. ఏపీలో పగ్గాలు చేపట్టిన చంద్రబాబు ఇద్దరు ఐఏఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, రాజమౌళిని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కేంద్రానికి లేఖ రాశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న 2009 ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి మిశ్రాను డీవోపీటీ ఏపీ సర్వీసుకు పంపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏవీ రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి. 2014 టీడీపీ ప్రభుత్వంలో 201519 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంవోలో కీలకంగా పనిచేశారు. రాజమౌళి ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏపీలో ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి పాలనపై దృష్టిపెట్టిన చంద్రబాబు సమర్థులైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై దృష్టిని సారించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, శాంతి భద్రతల అంశంలో సీనియర్ ఐపీఎస్ ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించారు. సీఎంవో కార్యాలయంలోనూ అనుభవం ఉన్న అధికారులను నియమించుకుంటున్నారు.

## మేం ఓడాం.. మీరు మోసపోయారు

- మీ తరపున మేం ప్రశ్నిస్తూనే ఉంటాం
- కూటమి ప్రభుత్వంతో మోసం ప్రారంభం
- వైసీపీ మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి



**విశ్వంభర, ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో మేం ఓడిపోయాం, మీరు మోసపోయారు అని పేర్కొన్నారు. ఓడిపోయిన వారి కంటే మోసపోయిన వారే ఎక్కువ దురదృష్టవంతులు... దుఃఖిస్తారు... మీ పరిస్థితి అదే అని వ్యాఖ్యానించారు. 'నేటి నుంచి ఐదు సంవత్సరాల పొడవునా ప్రతి రోజూ మీరు మోసపోతూనే ఉంటారు.. దుఃఖిస్తూనే ఉంటారు... ఆశించిన లబ్ధి మీకు అందక ఇబ్బందులు పడుతూనే ఉంటారు. మీ తరపున మేం ప్రశ్నిస్తూనే ఉంటాం, మీ తరపున మేం రాష్ట్ర ప్రభుత్వం మీద శాంతియుత పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటాం. మీరు మాకు ఓటు వేయలేకపోయినా ఫర్వాలేదు, మమ్మల్ని మీరు ఓడించినా ఫర్వాలేదు, మీ తరపున మేం పోరాటం చేసే క్రమంలో కనీసం నైతికంగా బలాన్ని అందించే ప్రయత్నం చేయండి. ఈ ఐదేళ్లలో మేం చేయబోయే పోరాటాలలో మీ మద్దతును మాకివ్వండి' అని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మోసం మొదలైంది. తొలి సంతకం డీఎస్సీపైనే అన్నారు. అంతకుముందు జగన్ మోహన్ రెడ్డి గారు 6 వేల ఉద్యోగాలతో డీఎస్సీకి అనుమతులు ఇస్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 వేల టీచర్ ఉద్యోగాలకు సంతకం చేశారు. మొత్తం కలిపితే 16 వేల ఉద్యోగాలు. రాష్ట్రంలో 50 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకం జరపాల్సి ఉంది. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయకుండా, 10 వేల ఉద్యోగాలకే సంతకం పెడతారా? తనను నమ్మి ఓటేసిన నిరుద్యోగ యువతను చంద్రబాబు ఈ విధంగా మోసం చేసినట్టే. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతలో 80 శాతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటేశారు. తద్వారా నా ఓటమికి కారణమయ్యారు. మరో మోసం కూడా చేస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పారు. వారికి రూ.10 వేల వేతనం ఇస్తామని చెప్పారు. కానీ పెన్షన్ల పంపిణీని ఇతర ఉద్యోగులతో చేపడుతూ, మీరు వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్టేనా? అని ప్రజలు అనుకుంటున్నారు"అని రాచమల్లు వివరించారు.

## పోలవరం ప్రాజెక్టును పరశీలించిన అంతర్జాతీయ నిపుణులు

- తొలి రోజు అప్పర్ కాపర్ డ్యాం, స్పిల్ వేల పరిశీలన



**విశ్వంభర, పోలవరం:** పోలవరం ప్రాజెక్టు వద్ద మొదటి రోజు విదేశీ నిపుణుల బృందం పర్యటన ముగిసింది. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం అప్పర్ కాపర్ డ్యాం, లోయర్ కాపర్ డ్యాం, స్పిల్ వేలను నిపుణులు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలించిన బృందంలో అమెరికా నుంచి వచ్చిన డేవిడ్ పి.పాల్, గెయిన్ ఫ్రాంకో డి.సిక్కో, కెనడా నుంచి వచ్చిన రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఉన్నారు. పరిశీలన అనంతరం విదేశీ ఇంజినీర్లు పోలవరం నుంచి రాజమండ్రి రోడ్డు మార్గాన బయలుదేరారు. సోమవారం డయాఫ్రం వాల్, ఈసీఆర్‌యఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతాలను పరిశీలించనున్నారు. జులై 3న వరకు జరిగే పర్యటనలో ప్రాజెక్టు ఇంజినీర్లు, క్రాంట్రాక్టు ఏజెన్సీలతో సమీక్షను నిర్వహించనున్నారు. సీపేజీ తీవ్రత తెలిపే సీజీయో మీటర్ రీడింగ్‌లు, మట్టి, రాతి నాణ్యత పరిశీలన, జియోఫిజికల్ నివేదికలు, ఎఎఫ్ఆర్‌వై ప్రతిపాదించిన జియో టెక్నికల్ పరిశోధన వివరాలను పరిశీలిస్తారు. అనంతరం ప్రాజెక్టు పనుల పరిస్థితిపై అంతర్జాతీయ నిపుణులు తుది నివేదిక ఇచ్చి జులై 4న స్వదేశాలకు వెళ్లిపోనున్నారు.

## నేటి నుంచే ఏపీ ఈఏపీసెట్ కౌన్సెలింగ్

- జులై 19 నుంచి తరగతులు ప్రారంభం



**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు షెడ్యూల్‌ను ఏపీ ఈఏపీసెట్ కన్వీనర్ నవ్య శనివారం విడుదల చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. జులై 1 నుంచి 7వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి అధికారులు అవకాశం కల్పించారు. జులై 4 నుంచి 10 వరకు ధ్రువపత్రాల పరిశీలన, 8 నుంచి 12 వరకు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం ఐచ్ఛికాల నమోదుకు అవకాశం ఇచ్చారు. జులై 13న ఐచ్ఛికాల మార్పు చేసుకోవచ్చు. జులై 16న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు జులై 17 నుంచి 22వ తేదీలోపు సంబంధిత కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని కన్వీనర్ పేర్కొన్నారు. ఇక జులై 19 నుంచి అన్ని ఇంజినీరింగ్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయని, ఫార్మసీ స్ట్రీమ్ ప్రవేశాలకు ప్రత్యేకంగా ప్రకటన విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ లో చెక్ చేసుకోవచ్చు. https://cets.apsche.ap.gov.in/APSCHE/APSCHEHome.aspx

ఇక ఈ ఏడాది ఏపీ ఈఏపీసెట్ 2024 పరీక్షలను కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగతి విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో మే 16 నుంచి 23 వరకు పరీక్షలు జరిగాయి. మొత్తం 3,62,851 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 3,39,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈఏపీసెట్ మార్కులకు ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ కల్పించి, వీటి ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో 1,95092 మంది, ఫార్మసీ, అగ్రికల్చర్ స్ట్రీమ్‌లో 70,352 మంది ఉత్తీర్ణత సాధించారు.

**ఏపీ ఈఏపీసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్**

- జులై 1 నుంచి జులై 7 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు
- జులై 4 నుండి 10వ తేదీ వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్
- జులై 8 నుండి 12వ తేదీ వరకు వెబ్ ఆప్షన్‌ల ఎంపిక
- జులై 13వ తేదీన ఆప్షన్‌ల మార్పునకు అవకాశం
- జులై 16వ తేదీన సీట్ల కేటాయింపు
- జులై 17 నుంచి 22వ తేదీ వరకు కాలేజీల్లో రిపోర్టింగ్
- జులై 19వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం

## పెన్షన్ పంపిణీలో అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

**వైసీపీ ఎంపీపీ జూటూరు హేమలత**



**విశ్వంభర, చిప్పగిరి:** ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు చిప్పగిరి మండలంలోని ఆయా గ్రామాలలో పెన్షన్ పంపిణీ ప్రక్రియలో అధికారులు ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలని వైసీపీ ఎంపీపీ జూటూరు హేమలత అధికారులను ప్రకటన ద్వారా ఆదేశించింది. గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల పింఛన్ పంపిణీ చేసే సంబంధిత అధికారులు ఖచ్చితంగా సమాచారం అందించాలన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు ఉండే విధంగా సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ పింఛన్ పంపిణీలో ప్రజా ప్రతినిధులకు గ్రామాలలో సమాచారం ఇవ్వకపోతే అలాంటి అధికారులపై కఠినమైన చర్యలు తప్పవన్నారు. అధికారులు పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా విధి నిర్వహణలో విధులు నిర్వహించాలని జూటూరు హేమలత కోరారు.

# రోహిత్ ఓ అద్భుతం

- భారత మాజీ ప్లేయర్ సచిన్



**విశ్వంభర, స్పోర్ట్స్ :** వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో ప్రొటీస్ జట్టుపై టీమిండియా జయకేతనం ఎగురవేసింది. విశ్వకప్‌ను గెలిచిన తర్వాత ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రోహిత్, విరాట్ కోహ్లీలను అభినందిస్తూ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బ్యాటింగ్ ద్వయం కెరియర్ ప్రారంభించిన టీ20 ప్రపంచకప్‌ను నెగ్గడం వరకు పలు అంశాలను గుర్తు చేశారు.ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా ఏడు పరుగులతో విజయం సాధించి.. 11 సంవత్సరాల తర్వాత మరో విశ్వకప్‌ను సాధించింది. దీంతో భారత క్రికెట్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులతో పాటు దిగ్గజ ఆటగాళ్లతో పాటు సెలబ్రిటీలు సైతం జట్టును అభినందించారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రజంటేషన్ కార్యక్రమంలో విరాట్ కోహ్లీ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

ఇక రోహిత్ శర్మ విలేకరుల సమావేశంలో రిటైర్‌మెంట్‌పై ప్రకటన చేశాడు. ఇక వీరిద్దరిని దగ్గరగా చూసిన సచిన్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'రోహిత్ కెరీర్‌ను ప్రారంభించినప్పటి నుంచి వరల్డ్‌కప్ కెప్టెన్‌గా ఎదిగేంత వరకు నీ ప్రాస్థానాన్ని దగ్గరుండి చూస్తున్నాను. నీ నిబద్ధత, ప్రత్యేకమైన నైపుణ్యం దేశానికి అత్యంత గర్వకారణంగా నిలిచాయి. నీ తిరుగులేని కెరీర్‌కు టీ20 వరల్డ్ కప్ విజయంతో ముగింపు పలకడం పర్ఫెక్ట్‌గా సరిపోయింది. వెల్డన్ రోహిత్! అంటూ సచిన్ ప్రశంసించాడు. ఇక విరాట్ కోహ్లీని ఉద్దేశించి.. 'క్రికెట్ ఆటలో నిజమైన చాంపియన్ నువ్వే. ఈ టోర్నమెంట్ మొదట్లో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నావు. గతరాత్రి ఆటలో జెంటిల్మన్ క్రీడలో గొప్ప ఆటగాళ్లలో ఒకరని నిరూపించావు. ఆరు వరల్డ్ కప్‌లలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి, చివరి ప్రయత్నంలో వరల్డ్ కప్ సాధించడం ఎంతటి మధురానుభూతిని కలిగిస్తుందో నాకు తెలుసు. ఇకపై సుదీర్ఘమైన క్రికెట్‌లో టీమిండియాకు విజయాలు అందించేందుకు పాటుపడాలని ఆశిస్తున్నాను' అంటూ టెండూల్కర్ పోస్టు పెట్టాడు.

# టీమిండియాకు భారీ నజరానా



**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన టీమిండియా జట్టుకు భారీ ప్రైజ్‌మనీ దక్కనుంది. బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. బార్బడోస్‌లో శనివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి ట్రోఫీని గెలుచుకున్న ఇండియా పురుషుల జట్టుకు రూ. 125 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నట్టుగా బీసీసీఐ తెలిపింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ జై షా ఆదివారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

'ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచినందుకు టీమిండియాకు రూ. 125 కోట్ల ప్రైజ్ మనీని ప్రకటించినందుకు నేను సంతోషిస్తున్నాను. జట్టు అసాధారణమైన ప్రతిభను, సంకల్పాన్ని ప్రదర్శించింది, టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తి చాటింది. ఈ అత్యుత్తమ విజయానికి ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి అభినందనలు' అని జై షా పేర్కొన్నారు. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో టీమిండియా ఏడు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఫలితంగా 11 ఏళ్లుగా ఐసీసీ ట్రోఫీ కోసం టీమిండియా కొనసాగిస్తున్న నిరీక్షణకు తెరదించింది. 150 కోట్ల మంది ప్రజల్లో సంతోషాన్ని నింపింది.

# గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వండి

- రోహిత్ స్థానాన్ని ఆయనతో భర్తీ చేయాలి
- అన్ని ఫార్మాట్లలో గొప్పగా రాణిస్తున్నాడు
- భారత మాజీ ప్లేయర్ సెహ్వాగ్



**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీ20 వరల్డ్ కప్2024 భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకుని పగిలిన గుండెతో బరిలోకి దిగిన భారత ఆటగాళ్లు ఈసారి పొట్టికప్‌ను మిస్ చేయలేదు. టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తిస్తూ జగజ్జేతగా నిలిచారు. వరల్డ్ కప్ గెలిచిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. భవిష్యత్ తరాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో విజయానంతరం తమ నిర్ణయాన్ని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో నయా సారథిని టీమిండియా సిద్ధం చేసుకోవాల్సి ఉంది. అయితే రోహిత్‌కు స్టాండ్ బై కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా గత కొన్నాళ్లుగా చిన్నచిన్న సిరీస్‌లకు నాయకత్వం వహించాడు. కాగా కెప్టెన్సీ రేసులో హార్దిక్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ కూడా ఉన్నారు. రోహిత్, హార్దిక్ గైర్హాజరీలో బుమ్రా, సూర్య కూడా జట్టును నడిపించారు. ఈ క్రమంలోనే టీ20ల్లో యువ ప్లేయర్ శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా కెప్టెన్సీ అప్పగించాలని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. 'గిల్‌కు సుదీర్ఘంగా కెరీర్ ఉంది. అతను మూడు ఫార్మాట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గతేడాది గొప్పగా పరుగుల వరద పారించాడు. దురదృష్టవశాత్తు టీ20 వరల్డ్ కప్2024కు దూరమయ్యాడు. నా పరంగా.. గిల్‌ను జట్టుకు కెప్టెన్‌గా చేయడమే సరైన నిర్ణయం. అన్ని ఫార్మాట్లకు రోహిత్ శర్మ గుడ్‌బై చెప్పిన వేళ సారథి స్థానాన్ని గిల్‌తో భర్తీ చేయాలి' అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.

# టీ20లకు జడేజా గుడ్ బై

- కోహ్లీ, రోహిత్ బాటలోనే జడ్డూ
- సోషల్ మీడియా ద్వారా వెల్లడి
- టీ20 కెరీర్‌లో గొప్ప ఘట్టమని వీడ్కోలు



**విశ్వంభర, స్పోర్ట్స్ :** భారత జట్టులో మరో స్టార్ ప్లేయర్ రిటైర్మెంట్ బాట పట్టాడు. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ప్రకటించాడు. గత 24 గంటల వ్యవధిలో టీ20లకు గుడ్‌బై పలికిన మూడో భారత ప్లేయర్ జడేజా! టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కూడా పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

**భావోద్వేగంతో జడ్డూ పోస్ట్**

టీ20 ఫార్మాట్‌కు గుడ్‌బై అంటూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా 35 ఏళ్ల రవీంద్ర జడేజా ఆదివారం ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్ గెలిచి తన కలను నెరవేర్చుకున్నాని భావోద్వేగంతో జడ్డూ పోస్ట్ పెట్టాడు. ''కృతజ్ఞతతో నిండిన హృదయంతో అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నాను. పొగరుతూ దూసుకెళ్లే గుర్రంలా నేనెప్పుడూ దేశం కోసం నా అత్యుత్తమ ఆటనే అందించాను. 'అదే జోరును ఇతర ఫార్మాట్లలో కొనసాగిస్తాను. టీ20 వరల్డ్ కప్‌ను అందుకోవాలనుకున్న నా కల నెరవేరింది. ఇది నా టీ20 కెరీర్‌లో అత్యున్నత దశ. ఎన్నో జ్ఞాపకాలు అందించినందుకు, మద్దతు కొనసాగిస్తున్నందుకు ధన్యవాదాలు'' అని జడేజా పేర్కొన్నాడు. ఈ టీ20 వరల్డ్ కప్‌లో జడేజా అన్ని మ్యాచ్‌లు ఆడాడు. తన స్థాయికి తగిన ప్రదర్శన చేయలేనప్పటికీ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మెరుపు ఫీల్డింగ్‌తో, బ్యాటుతో భారత్ ఛాంపియన్‌గా నిలవడంలో తనవంతు పాత్ర పోషించాడు.

**2009లో టీ20లోకి..**

స్పిన్ ఆల్‌రౌండర్ అయిన జడేజా 2009లో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ 74 మ్యాచ్‌లు ఆడిన జడ్డూ 515 రన్స్ కొట్టాడు. బంతితోనూ చెలరేగిన ఈ ఆల్‌రౌండర్ 54 వికెట్లు పడగొట్టాడు. 2022లో జడేజా టీ20ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు.

ఆ ఏడాది ఇంగ్లండ్‌పై 29 బంతుల్లోనే 46 రన్స్ చేశాడు. ఇక బౌలింగ్‌లో ఐర్లాండ్‌పై 3/15తో ఉత్తమ గణాంకాలు నమోదు చేశాడు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుపై కమిటీ వేశాం

- మూడు కొత్త స్టేడియాలు నిర్మాణం
- హెచ్‌సీఏ చీఫ్ జగన్ మోహన్ రావు



**విశ్వంభర, స్పోర్ట్స్ :** హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు తెలిపారు. ఆదివారం హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ క్రికెటర్ల పురోగతిని దృష్టి పెట్టుకుని భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్‌ను హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించే ఆలోచనలో ఉన్నామని, ఆయనతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. రెండు, మూడు జిల్లా కేంద్రాల్లో స్టేడియాలు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు.

టెండర్లు పిలిచి మహబూబ్‌నగర్ స్టేడియంలో టర్ఫ్ వికెట్, నిజామాబాద్ స్టేడియానికి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నామని చెప్పారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆడిట్‌లను ఆమోదించామని, బీసీసీఐకి పంపిస్తే పెండింగ్ నిధులు కూడా రిలీజ్ అవుతాయన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుపై కమిటీ వేశామని, ఆ కమిటీ విచారించి, బిల్లులు చెల్లింపులు చేస్తుందని తెలిపారు. కార్యదర్శి దేవ్‌రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి డొమెస్టిక్ సీజన్ ప్రారంభమవుతుందని చెప్పారు. మహిళల లీగ్ క్రికెట్‌కు రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మించే ప్రణాళిక ఉందని, కొత్త కోచ్‌లు, అంపైర్లు, గ్రౌండ్స్‌మెన్, స్కోరర్ల ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.






విశ్వంభర V3 NEWS

## అవి తెలియక చేసిన తప్పులు.. తెలుసుకున్న తర్వాత..



ఓ వైపు సినిమాలు చేస్తూ, మరో వైపు ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించిన టిప్స్ ఇస్తున్నది అగ్ర కథానాయిక సమంత. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అల్కేష్ షరోత్రితో కలిసి 'టేక్ 20' పేరుతో ఇన్‌స్టా వేదికగా ఆరోగ్య సూత్రాలను వల్లెవేస్తున్నది ఈ అందాలభామ. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని కూడా ప్రమోట్ చేస్తున్నది. ఇదిలావుంటే.. సమంత టిప్స్‌పై ఓ నెటిజన్ క్వశ్చన్ చేశాడు. 'ఇప్పుడీ సూక్తులు చెబుతున్నారు బాగానే వుంది. గతంలో మీరు అనారోగ్యమైన బ్రాండ్లను ప్రమోట్ చేశారు. దానికేం సమాధానం చెబుతారు?' అని అడిగాడు. దాంతో కంగు తినడం సామ్ వంతైంది. వెంటనే తను రియాక్టవుతూ 'గతంలో తప్పులు చేసిన మాట నిజమే. అవి తెలియక చేసిన తప్పులు. తెలుసుకున్న తర్వాత అలాంటి వాటిని ప్రమోట్ చేయడం పూర్తిగా ఆపేశాను. ప్రస్తుతం ఏవైతే ఆచరిస్తున్నానో.. వాటిని మాత్రమే చెబుతున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం తన సొంత నిర్మాణ సంస్థలో 'మా బంగారం' అనే సినిమాను రూపొందిస్తున్నది సమంత.




## మూడు రోజుల్లో రూ.415 కోట్లు

### బాక్సాఫీస్ వద్ద ప్రభాస్ 'కల్కి' మేనియా

టాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్‌గా ప్రభాస్ కల్కి 2898 ఏడీ సత్తా చాటుతుంది. మొదటిరోజు నుంచే కలెక్షన్ల సూనామీ సృష్టిస్తున్న ఈ చిత్రం మూడో రోజు కూడా అదే రిపీట్ చేసింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో జూన్ 27(గురువారం) ప్రేక్షకుల మందుకు వచ్చి మొదటి రోజు నుంచే భారీ వసూళ్లను రాబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజు రూ.191.5 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండవ రోజు రూ.95.3 కోట్ల వసూళ్లను సాధించింది. అయితే తాజాగా మూడు రోజుల్లో రూ.415 కోట్లు వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ఆదివారం వీకెండ్ కావడంతో ఈ కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాలో ప్రభాస్, దీపికా పదుకోణె, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, రాజేంద్ర ప్రసాద్, శోభన తదితరులు ముఖ్యపాత్రల్లో నటించగా.. టాలీవుడ్ స్టార్ నటుడు విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఒక యోధుడి పాత్రలో కనిపించాడు. ఇంకా వీళ్లే కాకుండా సీతారామం భామ మృణాల్ ఠాకూర్, మలయాళ నటి అన్నా బెన్, హాస్య నటుడు బ్రహ్మానందం, టాలీవుడ్ దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి, జాతి రత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, ఫరియా అబ్దుల్లా, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఇందులో నటించారు.

## సినీ ఇండస్ట్రీలో టాలెంట్ ఒక్కటే సరిపోదు



సినీ ఇండస్ట్రీలో హిట్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవడం కష్టం. వచ్చిన పేరును నిలబెట్టుకోవడం మరింత కష్టం. బాలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న భామ రిమీ సేన్. 'ధూమ్' సినిమాలో అభిషేక్ బచ్చన్ సరసన నటించి హిట్ కొట్టిన ఈ భామ తెలుగులో మెగాస్టార్ చిరంజీవి 'అందరివాడు'లోనూ మెరిసింది. 2003లో 'హంగామా' సినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రిమీ సేన్ గరం మసాలా, ఫిర్ హేరా ఫేరీ, గోల్‌మాల్, బాగ్‌బాన్ సినిమాలతో స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. అయితే, ప్రాధాన్యం లేని పాత్రలు రావడం వల్లే అప్పట్లో కొన్ని సినిమాలు చేయలేదని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది రిమీ. 'కొన్ని కథల్లో నా పాత్రకు పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. హంగామా, జానీ గద్దర్ లాంటి చిత్రాల్లో మంచి పాత్రలు చేశా. ఆ తర్వాత అలాంటి పాత్రలే వస్తే బాగుంటుందని కోరుకున్నా. కానీ వర్కవుట్ కాలేదు. అందుకే నా కెరీర్ అనుకున్నంత సక్సెస్ కాలేద'ని రిమీ వ్యాఖ్యానించింది. 'ఈ ఇండస్ట్రీలో టాలెంట్‌కు అంతగా ప్రాధాన్యం లేదు. ముందుగా వ్యక్తులను ఎలా మేనేజ్ చేయాలో తెలియాలి. లేకపోతే ఏ పనీ జరగదు. చాన్సులు అడుక్కోవడం, పీఆర్ చేయడం నాకు రాదు. స్నేహితులే నన్ను మోసం చేశారు' అని వాపోయింది రిమీ సేన్.

### ఎన్‌టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్..


## ఉత్తమ నటుడిగా ఆనంద్ దేవరకొండ



బేబీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ నటుడు ఆనంద్ దేవరకొండకు ఎన్?టీఆర్? ఫిల్మ్ అవార్డ్ వరించింది. హైదరాబాద్?లోని హెూటల్ దసపల్లాలో శనివారం ఎన్?టీఆర్? ఫిల్మ్ అవార్డుల వేడుక అట్టహాసంగా జరిగాయి. కళావేదిక, రాఘవి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో టాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో బేబీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ నటుడు ఆనంద్ దేవరకొండ ఉత్తమ నటుడిగా అవార్డును అందుకోగా.. ఉత్తమ దర్శకుడిగా బేబీ దర్శకుడు సాయి రాజేశ్?కు ఈ అవార్డు దక్కింది. గతేడాది భగవంత్ కేసరి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నిర్మాత సాహూ గారపాటికి బెస్ట్ ప్రోడ్యూసర్‌గా అవార్డు వరించింది. ఇక వీరితో పాటు సీనియర్ నటుడు మురళీమోహన్‌కు ఎన్?టీఆర్ లైఫ్‌టైం అచివ్‌మెంట్ అవార్డ్‌తో సత్కరించారు.

### అల్లరి నరేష్ బర్త్ డే స్పెషల్..

## 'బచ్చల మల్లి' గ్లింప్స్ రిలీజ్




టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చల మల్లి'. ఈ సినిమాకు సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహిస్తుండగా.. హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్ కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ఆకట్టుకుంది. ఇదిలావుంటే నేడు అల్లరి నరేష్ బర్త్ డే. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్ విడుదల చేశారు మేకర్స్. దుఃఖములు కలిగినప్పుడు దిగులు చెందనివాడు.. సుఖములు కలిగినప్పుడు స్పృహ లేని వాడు.. రాగము, క్రోధము, భయము పోయినవాడు.. అని మహాభారతంలో శ్రీకృష్ణుడి డైలాగ్‌తో ఈ టీజర్ మొదలవుతుంది. ఇక స్టోరీ ఎం రివీల్ చేయకుండా.. టీజర్ కట్ చేశారు మేకర్స్. చివరిగా ఎవడి కోసం తగ్గాలి ఎందుకు తగ్గాలి అంటూ నరేష్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇక అల్లరి నరేశ్‌కి ఇది 62వ చిత్రం. ఈ సినిమా కథ 1990 నేపథ్యంలో ఉండబోతుండగా.. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com